# ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలి



2లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 19, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




రాహుల్‌ని.. తీవ్రవాదిగా చిత్రకరించడం హేయణీయం.. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు బోమ్మ మహేష్‌గౌడ్

## రాహుల్‌గాంధీ మీద ఈగ వాలినా..

# చూస్తూ ఉరుకోం..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
భారత దేశ స్వాతంత్ర్యం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ఈగ వాలినా చూస్తూ ఉరుకోబోమని రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు బోమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ తీరుతెన్నులపై మహేష్‌కుమార్‌గౌడ్ విరుచుకుపడ్డారు. బిజెపి పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీని తీవ్రవాదిగా చిత్రీకరిస్తూ మాట్లాడడాన్ని టిపిసిసి అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. హుజురాబాద్‌లో రాహుల్ గాంధీ మీద అనుచిత వ్యాఖ్యాలు చేసిన వారిపై కేసులు పెట్టాలని, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌కు రాష్ట్ర అధ్యక్షులు సూచించారు.

2 లో..



2వ పేజీలో...

భారత సంస్కృతికి.. శిశుమందిర్‌లు

# దేవాలయాలు

## నూతన హాస్టల్ బ్లాక్‌ను ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి : బండి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు శిశుమందిర్‌లు దేవాలయాలుగా నిలిచాయని, వాటిని దేశ చరిత్రను వక్రీకరిస్తూ.. విదేశీ భావజాలాన్ని పెంచి పోషిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు కుట్రలు పన్ని, నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలపై నిప్పులు చెరిగారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయంలో నూతన హాస్టల్ బ్లాక్‌ను, గ్రంథాలయ భవనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, అవాస విద్యాలయం కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిట్టిమల్లె శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.



2 లో..

- దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో ఏఆర్ వీఆర్ ల్యాబ్‌ల ఏర్పాటు
- తెలంగాణలోతొలి ఏఆర్ వీఆర్ ల్యాబ్ పైలెట్ ప్రాజెక్టుగా కరీంనగర్ ఐటీఐ
- మోదీ బర్త్‌డే సందర్భంగా ఎంపీ నిధులతో ఏఆర్ వీఆర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిన బండి సంజయ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## కరీంనగర్ ఐటీఐలో ఏఆర్‌వీఆర్

# ల్యాబ్ ప్రారంభం

కరీంనగర్, ప్రభాతవార్త :
కరీంనగర్ ఐటీఐ కాలేజీలో తొలిసారిగా అగ్ మెంటెడ్ రియాలిటీ విడియో వర్చువల్ రియాలిటీ పద్ధతిలో వివిధ కోర్సులకు సంబంధించి బోధన విధానాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. తెలంగాణలోని తొలిసారిగా పైలెట్ ప్రాజెక్టు కింద కరీంనగర్ ఐటీఐ కాలేజీలో ఏఆర్ వీఆర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

## ఈనెల 28న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



2లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఈనెల 28 తుది ఓటర్ జాబితా గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు.2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ క్రమం తేది 13.09.2024 రోజున డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరిగింది.అందులో భాగంగా 18.09.2024 రోజున కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతలో కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

# రాహుల్‌గాంధీ మీద ఈగ వాలిన.. చూస్తు ఉరుకోం..



మొదటి పేజీ తరువాయి..

దేశం కోసం బలిదానాలు చేసిన గాంధీ కుటుంబంలో పుట్టి పెరిగిన వ్యక్తి రాహుల్‌గాంధీ అని, నెహ్రూ వేసిన ప్రజాస్వామిక బాటలో నేడు దేశం ప్రపంచ దేశాల సరసన చేరి, అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నదని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. భారత్‌జూడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీకి దేశవ్యాప్తంగా వచ్చిన ఆధారణ చూసి, బిజెపి పార్టీ అక్కసుతో రగిలిపోతున్నదని ఆయన అన్నారు. తీవ్రవాదుల చేతుల్లో తన కుటుంబాన్ని కోల్పోయిన రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఖబర్దార్ రాహుల్ గాంధీ మీద ఈగ వాలిన ఊరుకునేది లేదన్నారు. భారతీయ జనతా పార్టీ మతాన్ని అడ్డుపెట్టుకుని, మోది ప్రధాని అయ్యారని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రస్తుతం యావత్తు భారతదేశం ఇప్పుడు రాహుల్ గాంధీవైపు చూస్తున్నదని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చి తీరుతుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపికి రేపు రానున్న ఎన్నికల్లో వంద సీట్లు కూడా రావని ఆయన అన్నారు. భవిష్యత్తులో రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఓడిపోవడం ఖాయమన్నారు. బిజెపి నేతలు రాహుల్ గాంధీని టార్గెట్ చేసారని ఆయన అన్నారు. బిజెపి నేతల తీరు, పాలన విధానం దేశ ప్రజలు యావత్తు హర్షించడం లేదన్నారు. జమిలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక స్పష్టమైన విధానం ఉందని, ఆ విధానాన్ని కొనసాగిస్తామని మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేసారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, మాజీ జెడ్పి చైర్మన్ ఆరెపల్లి మోహన్, గూడెపు భాస్కర్‌రెడ్డి, టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ తిప్పారపు సంపత్, టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, మహిళా అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య , పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, వేముల పుష్పలత, సాయిని రవి, సుంకరి రమేష్‌లతో పాటు శ్రీనివాస్‌పటేల్, పూదరి శివ రేణుకతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత సంస్కృతికి.. శిశుమందిర్‌లు దేవాలయాలు

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులను ఉద్దేశించి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించడం శోచనీయమన్నారు. చీపురుపుల్లతో సైతం ఎకె 47 అయుధాలు చేసేంతటి శిక్షనను ఇస్తూ.. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు. అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదయాలను సంస్కృతిని సరస్వతి శిశుమందిర్ విద్యాలయాలు అందులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సరస్వతి శిశుమందిర్‌లో చదివిన విద్యార్థులు కార్పోరేట్ విద్యాలయాలకు మధ్య ఉన్న తేడాలను ఆయన వివరించారు. కార్పోరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడి సంస్కృతి కొనసాగుతున్న ఈ రోజుల్లో శిశుమందిర్ విద్యాలయాలు సంస్కృతిని కాపాడుతున్నాయని, తెలంగాణలో వేలాది టీచర్ పోస్టులు ఖాలీగా ఉన్నాయని, 20వేలకు పైగా స్కావెంజర్ పోస్టులు ఖాలీగా ఉన్న రాష్ట్ర ప్రభుత వ్ం పట్టించుకోవడం లేదని మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.

మధ్యాహ్నా భోజన బాధ్యతలు కూడా ప్రధానోపాధ్యాయులపైన పెట్టడంతో ప్రభుత్వ పాఠశాలు పూర్తిగా నిర్వర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాశాఖకు రాష్ట్రంలో ఇంత వరకు విద్యామంత్రులు లేకపోవడం శోచనీయమన్నారు. దేశంలో పలు రాష్ట్రాలలో నిత్యం ఎదురవుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు





నెమరువేసుకుంటూ శిశుమందిర్ విద్యాలయాలలో సమకాలీన అంశలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తుందన్నారు. శిశుమందిర్ విద్యాలయాలు మన సంస్కృతిని, మన సాం ప్రదాయాలను కాపాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వీటికి సహకరించకుండా ఉగ్రవాదానికి, మదర్సాలకు సహకరిస్తుందని మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నేడు సమాజంలో నేను శిశుమందిర్ విద్యార్థి అని, గర్వంగా చెప్పగలుగుతున్నానని సంజయ్ అన్నారు. ఒక కోటి 30లక్షల రూపాయలతో బాలికల హాస్టల్ నిర్మాణం చేసుకుని ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్లతో పాటు ఇతర జిల్లాల నుండి ఇక్కడ జమ్మికుంటకు వచ్చి విద్యానభ్యసించడం యోగాశాఖ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నం పెట్టే వ్యవసాయాన్ని విద్యార్థులకు నేర్పించడం హర్షణీయం అన్నారు. జమ్మికుంటలో 1973 సంవత్స రంలో సరస్వతి శిశుమందిర్ 1983 విద్యారణ్యభ్యసించడం ప్రారంభించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రమేష్‌బాబు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పుప్పాల రఘు, ఎర్రబెల్లి సంపత్‌రావు, సరస్వతి విద్యాపీఠం క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, శిశుమందిర్ కార ్యదర్శి తేలే రాజమౌళి, డాక్టర్ పచ్చిక శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ తిరుపతి, దేవేందర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్, ఆవాల రాజిరెడ్డి, జీడి మల్లేష్, చిదురాల భాస్కర్, పాఠశాల ప్రధానోపధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు, చంద విశ్వనాథం, నాతాడి మంజుల, ఆకుల రాజేందర్‌తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఓటరు జాబితా రూపకల్పనలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత కార్యాలయంలో ఓటరు జాబిత రూపకల్పనలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయితీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామపంచాయితి ఓటర్లు జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయితిలలో వార్డు వారిగా ఓటరు జాబిత సిద్ధం చేసి గ్రామ పంచాయితి కార్యాలయంలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామపంచాయితి విడుదల చేశామని తెలిపారు. అభ్యంతరాలు ,నూతన ఓటరు నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21లోపు సంబంధిత మండలాల ఎంపిడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 26లో అభ్యంతరారలను పరిష్కరించి సెప్టెంబర్ 28న తుది జాబిత విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఓటరు జాబిత పకడ్బందిగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల తమ సంపూర్ణ సహకారం అందజేయాలని అన్నారు. తంగళపల్లి మండలంలోని కేసిఆర్ నగర్ ప్రాంతంలో అధికంగా జనాభా ఓటర్లు ఉన్నందున దానిని ప్రత్యేక గ్రామపంచాయితి చేసే ప్రతిపాదనను పరిశీలించాలని రాజీకయ పార్టీల పక్షలు కొరగా ,ప్రభుత్వ పరిధిలోని అంశం ప్రభుత్వనికి నివేదిక ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా ఇంచార్జి పంచాయితీ అధికారి జిల్లా గ్రామిణ అధికారి శేషాద్రి డిప్యూటి సీఈవో గీత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఓటరు జాబితా రూప కల్పనలో సహకరించాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తును సెప్టెంబర్ 21లోపు సంబంధిత మండలాల ఎంపిడిఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెబర్ 26లోపు అభ్యంతరాలు పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీరభూచయ్య, వివిధ పార్టీల ప్రతినిధులు టి.సదానందం, ఎ.తిరుపతి, శశిభూషణ్, ఉప్పు రాజ్‌కుమార్, పి.సంపత్ రావు, ముత్యం రావు, శారద, రాజనర్సి ంగ్, ఆశ్‌పాషా, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## ఈనెల 28న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

మొదటి పేజీ తరువాయి..

ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో ప్రచురించిన ఓటర్ల జాబితాపై 14.09.2024 నుండి 21.09.2024 వరకు అభ్యంతరాల స్వీకరణ తీసుకోవడం జరుగుతుందని, 26.09.2024 వరకు అభ్యంతరాల పరిష్కారం చేయబడుతుందని, తుది ఓటర్ల జాబితా తేది 28.09.2024 రోజున అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఒక కుటుంబ సభ్యులు ఒకే వార్డు యందు ఉండేలా తగు చర్యలు తీసుకొనుటకు పంచాయతీ కార్యదర్శులకు, ఎంపిడివోలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సత్య ప్రసాద్ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, కాంగ్రెష్ భారతీయ జనతాపార్టీ, బహుజన సమాజ్‌పార్టీ, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం, టిడిపి జిల్లాస్థాయి నాయకులు హాజరైనారు.

## కరీంనగర్ ఐటీఐలో ఏఆర్‌వీఆర్ ల్యాబ్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

ఐటీఐ విద్యార్థి ఏట్రెడ్లోనైతే చేరతాడో ఆ కోర్సును ఎఆర్ విఆర్ ల్యాబ్ ద్వారా లైవ్‌లో నేర్చుకోవచ్చు ఎలక్ట్రిషియన్, వైర్‌మేన్ ట్రేడ్, వెల్డర్, ఫిట్టర్, మెకానికల్ ట్రేడ్, టర్నర్ ట్రేడ్ ఇలా పలు రకాల కోర్సులను ఎఆర్ విఆర్ ల్యాబ్‌లో ప్రాక్టీస్ చేయొచ్చు ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్వాఖా పక్షోత్స వాల్లో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ లాడ్స్ ద్వారా ఏఆర్, వీఆర్ ల్యాబ్‌ను కరీంనగర్ ఐటీఐ కాలేజీలో బుధవారం ఆయన ప్రారంభించారు. అగ్‌మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి ఏ విధంగా ప్రాక్టీస్ చేయొచ్చనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది పైలెట్ ప్రాజెక్టు మాత్రమే అన్నారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఏఆర్ విఆర్ ల్యాబ్‌ను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. అంతిమంగా కరీంనగర్ ఐటీఐలో చదువుకున్నానని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరాలని, అదే సమయంలో ఇక్కడ చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తన లక్ష్యమన్నారు. ఐటీఐ కాలేజీలో వాష్ రూంకు ఇబ్బంది ఉందని, కిటికీలు దెబ్బతిన్నాయని విద్యార్థులు సంజయ్ దృష్టికి తీసుకురావడంతో వాటితో పాటు కాలేజీలో కనీస సౌకర్యాలన్నీ కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నరేంద్రమోదీ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌వమెంట్‌కు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారని అన్నారు. పిల్లలకు చదువు చెప్పి పంపితే సరిపోదు బయటకు వెళ్లే ముందు ఆ కోర్సుకు సంబంధించి మార్కెట్‌లో ఉన్న పోటీని తట్టుకునే విధంగా పూర్తి నైపుణ్య శిక్షణనిచ్చి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే మోదీ లక్ష్యమన్నారు. కరీంనగర్ ఐటీఐ కాలేజీ విషయానికొస్తే 1994లో ఏర్పాటైందన్నారు. ఈ 30 ఏళ్లలో టెక్నాలజీని అప్‌డేట్ చేసుకొని విద్యార్థులను తీర్చి దిద్దాలనే సంకల్పంతో ఎఆర్ విఆర్ ల్యాబ్‌ను పైలెట్ పద్ధతిలో ఎంపీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన మొట్టమొదటి ఎఆర్ విఆర్ ల్యాబ్ ఇది తెలిపారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది కానీ, ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. ఎఆర్ విఆర్ అంటే అగ్ మెంటెడ్ రియాలీ (చేస్తున్న పనికి సంబంధించిన వైబ్రేషన్) వర్చువల్ రియాలిటీ (కళ్లముందే కన్పించడం) ఐటీఐలో చేరిన విద్యార్థిఏ కోర్సులో నైతే చేరతాడో ఆ కోర్సును ఎఆర్ విఆర్ ల్యాబ్ ద్వారా లైవ్‌లో నేర్చుకోవచ్చన్నారు. ఎలక్ట్రిషియన్, వైర్ మేన్ ట్రేడ్, వెల్డర్, ఫిట్టర్, మెకానికల్ ట్రేడ్, టర్నర్ ట్రేడ్ ఇలా పలు రకాల కోర్సులను ఎఆర్ విఆర్ ల్యాబ్‌లో ప్రాక్టీసు చేయొచ్చన్నారు. టైలరింగ్ కోర్సు తీసుకుంటే. మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ రకాల డిజైన్లతో ఎట్లా టైలరింగ్ చేస్తున్నారో ఈ ఎఆర్ విఆర్ ల్యాబ్‌లో నేర్చుకోవచ్చు అని తెలిపారు. కళ్లముందే కొత్త కొత్త పద్ధతుల్లో టైలరింగ్ నేర్చుకునే విధానం కన్పిస్తుందన్నారు. దానికి తగ్గట్టుగా కటింగ్, డిజైనింగ్, ఎంబ్రాయిండిగ్ వంటివి నేర్చుకోవచ్చన్నారు. ఎఆర్ విఆర్‌లో కళ్లముదే కన్పించడమే కాదు. నేర్చుకున్నే క్రమంలో ఆ ఫీల్‌కు సంబంధించి వైబ్రేషన్స్ కూడా చేతులకు తగులుతాయన్నాయన్నారు. గతంలో ల్యాబ్‌లో ఒక గంట పాటు నేర్పేవారన్నారు. అద్యాపకులు కొరత ఉన్నందున విద్యార్థులపై వ్యక్తిగతంగా మానిటరింగ్ ఉండే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులు ఎన్ని గంటలైనా ఇక్కడ ప్రాక్టీస్ చేసుకోవచ్చన్నారు. ఎవరు ఎంత సేపు ప్రాక్టీస్ చేస్తున్నారు? ఎవరు ఏ తప్పు చేస్తున్నారో గమనించి వాటిని సరిచేసే అవకాశం కూడా ఆర్ విఆర్ ల్యాబ్ ద్వారా అవకాశం కలుగుతుదంన్నారు.

హార్డ్‌వేర్ మిషన్ తీసుకుంటే కొంతకాలానికి అప్ డేట్ వెర్షన్ మిషన్ వస్తే పాతది పక్కన పడేయాలన్నారు. కొత్త హార్డ్‌వేర్‌ను తెచ్చుకొని దాని ప్రకారం నేర్చుకునే అవకాశం విద్యార్థులకు ఉండేది కాదు కానీ ఎఆర్ విఆర్ ల్యాబ్ వల్ల ఆబాధ లేదన్నారు. ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్తగా వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవడం అప్ డేట్ అయిన మిషన్ల ద్వారా ఎట్లా వర్క్ చేయవచ్చు తెలుసుకునే అవకాశం విద్యార్థులకు ఏర్పడిందన్నారు. ఇవన్నీ కూడా ఐటీఐ కరిక్యూలమ్ ప్రకారమే పాఠాలను డిజిటలేషన్ పద్ధతిలో బోధిస్తారన్నారు.



# మాజీ సిఎం కెసిఆర్ పాలనలో స్వర్ణయుగం

- బిఆర్ఎస్ పాలనలో రైతాంగ సమస్యలు పరిష్కారం
- ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆరు గ్యారెంటీల అమల్లో వైఫల్యం
- పూర్తిస్థాయిలో రైతులు రుణమాఫీ జరగలేదు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మాజీ సిఎం కెసిఆర్ పాలన తెలంగాణలో స్వర్ణయుగం లాంటిదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిరైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్పార్టీ కార్యాలయం నుండి రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద కలెక్టర్‌కు వినతిపత్రంతో పాటు రుణమాఫీ కానీ రైతుల వివరాల పత్రాలను అందజేసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్,జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంత,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,రాష్ట్ర నాయకులు వొరకంటి రమణారావు, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డిలు ఉన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి కుర్చీలో కూర్చునే దాకా ఒక మాట కూర్చున్నాక మరో మాట మాట్లాడుతున్నారని అన్నారు.డిసెంబర్ 9న రుణమాఫీ,రైతు భరోసా,కూలీలకు కూడా డబ్బులు ఇస్తామని మాయ మాటలు చెప్పాడని,అబద్దపు పునాదుల మీద రేవంత్‌రెడ్డి గద్దెనెక్కారని,అది ఎంతో కాలం నిలవదని పేర్కొన్నారు.రైతుబంధుని భరోసాగా పేరు మార్చి నిధులు ఇవ్వలేదని ఇది సరికాదని అన్నారు.40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు.పల్లెల్లో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని,ఊరిలోకి వెళ్లి రైతులను అడగండి,వాస్తవాలు తెలుస్తాయి అని పేర్కొన్నారు.రైతుల ఉసురు తప్పక ప్రభుత్వంకు తగులుతుంది ఉన్నారు.కుర్చీలా కోసం,పదవులు కాపాడుకోవడం కోసం ఢిల్లీ పెద్దల మెప్పు కోసం విగ్రహాలు ఏర్పాటు చేయడం తప్ప,రైతు రుణమాఫీపై శ్రద్ధ లేదు అని పేర్కొన్నారు.కుర్చీ గ్యారెంటీపై ఉన్న ధ్యాస,ఇచ్చిన ఆరు గ్యారెంటీలై లేకపోవడం విచారకరం అన్నారు.కెసిఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం లాంటిదని పేర్కొన్నారు.24 గంటల కరెంటు నీరు విత్తనాలు అందుబాటులో ఉంచి పెట్టుబడి సాయం అందించి విత్తనం నాటిన నుండి పంట కొనుగోలు చేసే వరకు రైతుకు అండగా ఉండి రైతుబంధుగా కెసిఆర్ నిలిచారని అన్నారు.ఆ పాలనకు మీ పాలనకు ఉన్న వ్యత్యాసం చూసి రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి షరతులు లేకుండా భేషరతుగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు,మాజీ జెడ్పిటిసిలు,కౌన్సిలర్లు,మాజీ ఎంపిసి చైర్మన్లు,వైస్ చైర్మన్లు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ,మండల నాయకులు,కార్యకర్తలు, మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన నిందితురాలికి ఏడాది జైలు శిక్ష

**- వివరాలు వెల్లడించిన డిఎస్పి చంద్రశేఖర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి పల్లెకు చెందిన వోల్లాల మల్లయ్య అనే వ్యక్తి వద్ద కరీంనగర్ చెందిన కిన్నెర మల్లవ్వ అనే మహిళ 2017 సంవత్సరంలో 4లక్షల 30వేల అప్పు తీసుకొని తిరిగి మల్లయ్య కుతూరు మల్లయ్య కూతురు పెల్లికి అప్పు తిరిగి ఇస్తామని పేపర్ రాసి ఇవ్వగా కూతురు వివాహన్నికి డబ్బులు కావలని మల్లవ్వను అడుగగా ఇవ్వకపోవడంతో బెదిరింపులకు గురి కావడంతో మల్లయ్య అత్మహాత్య చేసుకోవడం జరిగిందని డిఎస్పి చంద్రశేఖర్ తెలిపారు.ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేసి మల్లవ్వని రిమాండ్ తరలించడం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసులో సిఎంఎస్ రవీంద్రనాయుడు అధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నవీన్,సిఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ కోర్టులో 10 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మిప్రసాద్ వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయ మూర్తి నేరం రుజువు కావడంతో నిందుతురాలు మల్లవ్వకి ఏడాది జైలు శిక్ష విధించినట్లు డిఎస్పి తెలిపారు.బెదిరింపులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కరీంనగర్ చెందిన కిన్నెర మల్లవ్వ మహిళకు శిక్ష పడడంతో కీలకంగా వ్యవహరించిన వారిని ఎస్పి అఖిల్ మహాజన్ అభినందించారు.

### కువైట్‌లో జగిత్యాల వాసి మృతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ,కటికెవాడకి చెందిన కొత్తకొండ సాయికృష్ణగౌడ్(37) జీవన్ ఉపాధి కోసం కువైట్ వెళ్లాడు.ఆదివారం డ్యూటీ చేసుకొని రూంకి వచ్చి నిద్రిస్తుండగా హార్ట్‌స్ట్రోక్ వచ్చి చనిపోయాడు.మృతుని దేహాన్ని బుధవారం ఇంటికి తీసుకొచ్చారు.మృతునికి భార్య, కొడుకు(8),పాప(6) ఉన్నారు.భార్య పిల్లల ఏడుపుని చూసి స్థానికులు కన్నీటి పర్యంతులయ్యారు.మద్య తరగతికి చెందిన కొత్తకొండ సాయికృష్ణగౌడ్ గత పది సంవత్సరాలుగా కుటుంబ పోషణ నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి పనిచేసుకునేవారు.ఈ మద్య ఇండియాకు వచ్చి తీర్థయాత్రలకు వెళ్లి మొక్కులు చెల్లించుకొని గత నెల రోజుల క్రితం తిరిగి మళ్లీ గల్ఫ్‌కు వెళ్లాడు.ఆకస్మాత్తుగా గత ఆదివారం సాయికృష్ణ మృతి చెందాడని తన స్నేహితుల ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.గత నెల రోజుల క్రితం ఇండియాలో కుటుంబ సభ్యులతో స్నేహితులతో కలిసి సంతోషంగా ఉన్న సాయికృష్ణ మరణించాడు అనే వార్తను విని తన కుటుంబ సభ్యులు తట్టుకోలేక పోయారు.రెండు రోజుల తర్వాత ఈరోజు వచ్చిన అతని మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా రోధించారు.స్థానికులు సైతం కంట తడి పెట్టారు.మృదుస్వభావి అయిన సాయికృష్ణ అందరితో కలసి మెలిసి కుటుంబ సభ్యుల వలె ఆప్యాయంగా పలకరించే వ్యక్తి అని భావిస్తున్నారు.అతడి మృతదేహం ఈరోజు రావడంతో అంత్యక్రియలు నిర్వహించారు.అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుకున్నారు.

# దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ఆర్టీసి బస్సులో మృతి చెందిన రవీంధర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :




పౌర్ణమి సందర్బంగా మంచిర్యాల జిల్లాలోని గూడెం సత్యనారాయణ స్వామి దైవ దర్శనానికి వెళ్లివస్తూ ఆకస్మాత్తుగా బస్సులోనే మృతి చెందిన గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ రవీంధర్(51).ప్రతి పౌర్ణమికి గూడెం వెళ్లి సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకునే రవీంధర్ ఎప్పటిలాగే బుధవారం పౌర్ణమి సందర్బంగా గూడెం వెళ్లారు.స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం తిరుగు ప్రయాణంలో ఆర్టీసి బస్సులో వస్తుండగా వెల్గటూర్ వద్దకు వచ్చేసరికి ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తోటి ప్రయాణికులు సిపిఆర్ చేశారు.అయినా అక్కడికక్కడే మరణించాడని గ్రామస్తులు తెలిపారు.ఆయనకు బార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.పిల్లలను మంగళవారం రోజున హైదరాబాద్‌లోని హాస్టల్‌కు పంపించారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల,కళాశాలలో ఉపాధ్యాయుడిగా అధ్యాపకుడిగా ఎంతో మందికి విద్యాభ్యాసం చేశారు.అందరితో కలివిడిగా ఉండే ఆయన మరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత గుర్తింపు కార్డులు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో బుధవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న దూస రమేష్ సాధారణ బదిలీలలో భాగంగా ఈ పాఠశాలలో చేరి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వారి సొంత ఖర్చులతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులందరికీ వ్యక్తిగత గుర్తింపు కార్డులను అందజేసి,తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఆనందోత్సహాలను వ్యక్తం చేస్తూ, తమ ప్రధానోపాధ్యాయులు కి కృతజ్ఞతాభివందనాలను తెలియజేశారు. ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్,వీణ,కన్నయ్య,మొండయ్య, లక్ష్మీపతి,సంపత్‌కుమార్,శ్రీకళ,స్వామిలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వెదురు బొంగుల వాడకాన్ని ప్రోత్సహించాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



ప్రభుత్వం వెదురు బొంగుల వాడకాన్ని ప్రోత్సహించాలని మేదరి సంఘం నాయకులు తెలిపారు. ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకోని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో వెదురు బొంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వరకు మేదర్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ పుష్పలత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ప్రభుత్వం వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలని, మేదర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అన్నారు. మేదరి బంధు పథకం అమలు చేయాలని, వెదురు రేటు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 5 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో వెదురు ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. అలాగే మండల మేదరి సంఘం భవనానికి 5 గుంటల స్థలాన్ని కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుల్ల బాలయ్య, గౌరవ అధ్యక్షులు గుల్ల రాజయ్య, ఉపాధ్యక్షులు రఘు, నాయకులు మహేష్, నరేష్, దేవయ్య, గంగరాము, శ్రీనివాస్, బుచ్చయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జై గణేష్ మహారాజ్ కి జై

**జగిత్యాలలో 3వ రోజు ఘనంగా గణేష నిమజ్జనం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోనే వాణినగర్ ధర్మశాల ప్రాంగణంలో త్రిషుల్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుని బుధవారం మహిళల కోలాటాలు,యువతుల నృత్యాలు,భక్తుల భజనల మద్య పల్లకిలో గణేశుని నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.



# ఘనంగా హిందీ దివాస్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం హిందీ దివాస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, పాటల, నృత్య, క్విజ్ పోటీల నిర్వహణతో పాటు చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుని సరిత, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**- స్వచ్ఛత హీ సేవా...**

ఎంపిడివో మేరుగు శ్రీధర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులో ర్యాలీ, మానవహారం, స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు.

**- మాదక ద్రవ్యాలపై అవగాహన...**

వీణవంక మండల ఎస్ఐ తోట తిరుపతి బుధవారం పాఠశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాలు అలవాటు కాకుండా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, వైద్య, విద్యా సిబ్బంది పాల్గొన్నారు.

**పేరు మార్పు**

నేను అనగా కోడూరు శాంతి ప్రియ భర్త కలగోట్ల గౌరీ శంకర్ రెడ్డి . నా పేరు నా యొక్క ఆధార్ కార్డులో , పాన్ కార్డులో , SSC మెమోలో కోడూరు శాంతి ప్రియ అని కలదు. నా యొక్క పాస్పోర్టులో కలగోట్ల శాంతి ప్రియ అని ఉన్నది. ఇప్పుడు నేను ఈ పేరును కోడూరు శాంతి ప్రియగా మార్చుకున్నాను.

# మానకొండూర్ చెరువులో దొంగలు పడ్డారు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్యదర్శి రేవంత్‌రెడ్డి

### జీపీకి రూ.3లక్షల నష్టం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామచెరువులో దొంగలు పడి గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయం లక్షల్లో నష్టం చేకూరిందని మానకొండూర్ పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డి బుధవారం మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామ చెరువులో గణేష్ నిమజ్జనం కోసం కరీంనగర్ పట్టణం, మానకొండూర్, తిమ్మాపూర్ మండలంలోనుండి వందలాది విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేయడం జరిగిందని తెలిపారు. మానకొండూర్ చెరువులో సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు కొనసాగి నిమజ్జనం ముగిసింది. మానకొండూర్ చెరువులో 722విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగిందని, ఇందులో భాగంగా వినాయక విగ్రహాలకు సంబంధించిన స్క్రాప్, ఇపుక స్టాండ్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు టీఎస్ జీరో టు యు డి 2051, టీఎస్ 23 ట్ 5677 ట్రాక్టర్లో ఎత్తుకెళ్లారని దీంతో సుమారు గ్రామపంచాయతీకి రూ.3లక్షల వరకు నష్టం వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెరువులో నుండి అనుమతులు లేకుండా దొంగిలించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని మానకొండూర్ సీఐ స్వామికి కార్యదర్శి రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

# మండల ఆటో కార్మిక సంఘం, జేఏసీ నూతన కమిటీ



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల ఆటో కార్మిక సంఘం,మండల జేఏసీ కన్వీనర్లు గడమల్ల జితేందర్(వెల్ది), దూలం వీరస్వామి(కొండపల్కల), మారం సతీష్(రంగపేట)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఆటో కార్మిక సంఘం జేఏసీ కమిటీ అధ్యక్షుడు మద్దెల రాజేందర్, నియోజకవర్గం అధ్యక్షుడు అంతగిరి సంపత్ తెలిపారు. మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వర దేవాలయం సమీపంలో మండల ఆటో కార్మిక సంఘం జేఏసీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. మానకొండూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నెల్లి శంకర్(మానకొండూర్), ఉపాధ్యక్షుడు రావుల రమేష్(కెల్లేడు), బుర్ర సంపత్(గంగిపల్లి), ప్రధాన కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్(వేగురుపల్లి), సహాయ కార్యదర్శి మార్ల కృష్ణ(అన్నారం), కోశాధికారి దాడి అనిల్(లింగాపూర్), ఆర్గనైజర్స్ ధర్పల్లి ఐలయ్య(దేవంపల్లి), రామగిరి మహేందర్(గట్టుదుద్దెనపల్లి), ఆరెల్లి సతీష్(ఈదులగట్టెపల్లి),ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఎం.రామ్‌గోపాల్‌రెడ్డి, నాగుల మహేందర్, కొత్తూరు సత్యనారాయణ, మారం సంపత్, శ్రీనివాస్, మండల ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

## రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుటు రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకనుంచి తాము సహించబోమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. బీజేపీ మాజీ శాసనసభ్యుడు తన్వీదర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరాగాంధీకి పట్టిన గతే రాహుల్‌గాంధీకి పడుతుందని బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవిగా పరిగణించాలన్నారు. హింసను ప్రేరేపించేలా నేరపూరిత వ్యాఖ్యలు చేసిన తన్వీదర్‌సింగ్‌పై ఇప్పటవరకు చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుపట్టారు. ఈవిషయంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాలు స్పందించక పోవడం, కేంద్రంగాని, బీజేపీ అధిష్టానం గాని తన్వీదర్‌సింగ్‌పై చర్యలు తీసుకోకపోవడం అనుమానాల కు తావిస్తోందన్నారు. బీజేపీ నేతలు కొందరు పథకం ప్రకారం రాహుల్‌గాంధీపై తప్పుడు ప్రచారం సాగిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. ఇకముందు రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలి

### - మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు, వార్డు ప్రజలకు తడి, పొడి చెత్త పై మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, వార్డు కౌన్సిలర్ రావికంటి రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ మాట్లాడుతూ... వార్డులలోని ప్రజలు, సంఘ సభ్యులు చెత్తను వేరు చేయాలని, తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 17 చెత్త సేకరణ వాహనాలు వార్డులలో నడుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంటి పన్ను వసూళ్ళలో జమ్మికుంట 5వ ర్యాంక్ సాధించిందని, రానున్న రోజుల్లో చెత్త సేకరణలో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ మంచి ర్యాంక్ సాధించాలని సంఘ సభ్యులను, వార్డు ప్రజలను కోరారు. కూరగాయాలు, కిరాణ సామాన్లు కొనేందుకు వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బాగ్స్ ఉపయోగించాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు నీరును పారబోయాలని అన్నారు. లేని యెడల దోమలు వ్యాప్తి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు అబేధాభాను, మల్లీశ్వరి, రజితలతో పాటు పలువురు సంఘ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సిబ్బందితో పనితీరు సమీక్షా సమావేశం

### - ఎంపిడివో గుండె బాబు



**కమలాపూర్, ప్రభాత వార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు బుధవారం వివిధ పారామితులలో పనితీరును అంచనా వేయడానికి కమలాపూర్ ఎంపిడివో కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులు, కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడం ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించడం, అభివృద్ధి కోసం వ్యూహాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు తో పాటు మండల పరిషత్ అధికారి రవి, ఎక్స్‌టేన్షన్ కో ఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్ తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కోర్సు ఫలితాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి తెలిపారు. కోరుట్లలో పట్టణంలో విలీన గ్రామమైన యెఖీన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి, పోస్టర్స్, బ్యానర్స్‌లను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్ స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోనెల మహేష్, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో అన్నప్రసాన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 27వ వార్డులోని అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నప్రసాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను వినియోగించుకోవాలన్నారు. సెంటర్‌ల ద్వారా అందించే పౌష్టికాహారంతో తల్లి, పిల్లలు బలంగా ఉంటారన్నారు. అనంతరం పౌష్టికాహారంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, రాజేశ్వర్, పావని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల నూతన కార్యవర్గం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



రేషన్ డీల్లర్ల సంక్షేమ సంఘం తిమ్మాపూర్ మండల కార్యవర్గ సమావేశం బుధవారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడిగా మాచర్ల అనిల్‌కుమార్ గౌడ్, ఉపాద్యక్షులుగా కె.వనిత, ప్రధాన కార్యదర్శిగా బి.లక్ష్మన్,సంయుక్త కార్యదర్శిగా బి.రాజయ్య,కోశాధికారిగా ఈ.రాధమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అద్యక్షులుగా నగునూరి నీల,కార్యవర్గ సభ్యులుగా పి.మల్లేశం, టీ.మల్లయ్య,ఎం రాములు, పి.సత్యనారాయణ,ఎస్ ప్రియాంక, కె.సౌజన్యలను ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా అద్యక్షుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ డీలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్షనర్ల ఆశలన్నీ క్యాబినెట్ పైనే...!

## టిపెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఈనెల 20న జరిగే క్యాబినెట్ మీటింగ్‌పైనే ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.దసరా ముందు డిఎలు,పిఆర్సీ,పెండింగ్ సమస్యలపై తీపి కబురు చెప్తారని ఎదురుచూపులు చూస్తున్నామని, ఎంతోకాలంగా డిఎ,పిఆర్సీ ఇతర సమస్యలు అపరి ష్కృతంగా ఉన్నాయి.మొత్తం 5 డిఎలు, రెండో పిఆర్సీ నివేదికతోపాటు ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నార న్నారు.ఆగస్టు 15 తర్వాత ఉద్యోగులకు డిఎలు ప్రకటిస్తారని అంతా భావించామని ప్రభుత్వం కూడా రైతు రుణ మాఫీ పూర్తైన వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షనర్లకు సంబంధించిన డిఎలను ప్రకటిస్తామని ప్రకటిం చింది.కానీ రైతు రుణమాఫీ తర్వాత ప్రభుత్వం ఎలాంటి ప్రకటన లేదు.దసరా, దీపావళి పండుగల దృష్ట్యా పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తమ టిపిసిఎ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఈనెల 13న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి,ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కలకు వినతిపత్రం సమర్పించా మన్నారు. దీంతో ఈనెల 20న జరిగే క్యాబినెట్ సమావేశంలోనా పెండింగ్ డిఎల విడుదల,పిఆర్సీ ఫిట్మెంట్ నగదు రహిత వైద్య సౌకర్యాలపై, తదితర ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వంను కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యా క్షులు వెల్ముల ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్, నాయకులు పబ్బా శివానందం, విఠల్, సత్యనారాయణ, దేవేంధర్‌రావు, నారాయణ,మధుసూదన్‌రావ్,ప్రసాద్,మురళీధర్, కరుణ,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :


పిల్లల ఎదుగుదలకు మంచి పౌష్టికాహారం ఎంతో ఉపయోగపడుతుందని అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి అన్నారు.గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ సెక్టార్‌లోని రాఘవపట్నం,బొంకూర్,వెనుగుమట్ల, ఇబ్రహీంనగర్, రాపల్లి,నందిపల్లి అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం సందర్భంగా పిల్లలకు అన్న ప్రాసన,అక్షరాభ్యాసం,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. పిల్లలకు అందించే పోషకాహారం గురించి తల్లులకు తెలిపారు.పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తినిపించాలని ప్రతినెల సెంటర్‌కు తీసుకువచ్చి పిల్లల బరువులు తుచాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్ రమాదేవి,వి.రమాదేవి, స్వప్న,రాధా, సునీత,



శాంత,లక్ష్మి,వనిత,రజిత,రాజేశ్వరమ్మ,తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# విప్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపికజితేంధర్‌రెడ్డిలు బుధవారం ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం విప్‌కు అందజేశారు.తమపై నమ్మకముంచి ఇంత పెద్ద బాధ్యతను ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.మీ ఆశీర్వాదంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.వారితో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి,జిల్లా నాయకులు గుండాటి జితేందర్‌రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రత పాటించాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



గ్రామాల్లో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ గ్రామాల్లో ప్రజలకు ముందు జాగ్రత్తగా పాటించాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంట్లో చుట్టుప్రక్క పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఇంటి చుట్టూ కలుపు మొక్కలు పెరగకుండా శుభ్రం చేయాలని దోమల పెరుగుదలకు కారణం అవుతాయని పరిశుభ్రత పాటించడం వలన అనారోగ్య బారిన పడకుండా కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మండల పంచాయతీ అధికారి రవిబాబు,ఆశావర్కర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,మేడిపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కేక్‌కట్ చేయడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ పెద్దలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## బాద్రపద పౌర్ణమి సందర్బంగా శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో వేడుకలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా మంగళవారం స్వామి ఉత్సవ మూర్తికి అభిషేకం,అలంకారం, హారతి,సామూహిక శ్రీహనుమాన్ చాలీసా పారాయణం జరిగింది.ప్రముఖ గాయకులు,బ్రహ్మశ్రీ నరేంద్రశర్మ ఆధ్వర్యంలో విశేష పూజాదికాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బట్టు సుధాకర్,వీరబత్తిని శ్రీనివాస్,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,గుడికందుల శ్రీనివాస్,నూనె రాధాకిషన్,ఉటూరి ఉమాపతి,మానుక సంతోష్,కొత్తపల్లి శ్రీనివాస్,కొత్తపల్లి నాగభూషణం,ఎలగందుల నాగభూషణం పాల్గొన్నారు.

## సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని ఆత్మకూర్,దమ్మన్నపేట్ గ్రామాలలో గొర్రెలు,మేకలకు పిపిఆర్ వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా వెటర్నరీ డా.రవీంధర్ మాట్లాడుతూ మండలంలోని దాదాపు 20 గ్రామాలలో పిపిఆర్ టీకాలు వేయడం జరిగిందని అన్నారు.పశువుల మేతకు సంబంధించిన జొన్న గడ్డి,మొక్క జొన్న విత్తనాలు 70 శాతం సబ్సిడీపై 5 కెజిల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని అవసరమున్నవారు గొల్లపల్లి పశువైద్య శాలలో సంప్రదించాలన్నారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## జిల్లాస్థాయి ఆటల పోటీలకు అంతర్గాం విద్యార్థుల ఎంపిక

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా స్థాయి పాఠశాలల క్రీడలకు అంతర్గాం పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఎ.పూజ,టి.కీర్తన,బి.ఇందు, కె.అశ్విని, జె.వైశాలి, ఎస్.శరణ్య,ఎ.కీర్తన,పి.స్వాతి,కె.దీపిక,ఎస్.హర్షవర్ధన్,ఎమ్.మనోజ్,శ్రీహర్ష, ఎ.తిరుమలేష్,ఎ.స్వామి,ఎంపిక అయినట్లు అంతర్గాం ఉన్నత పాఠశాలకు చెందిన ప్రదానోపాద్యాయులు సింగు సత్తయ్య తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను అంతర్గాం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు చీటి భూపతిరావు,ఉపాధ్యాయులు బాలె సరోజ,ఎర్రోజు అనిత,మాడ రజనీకర్ రెడ్డి,రాజేంధర్,ఎండి ఫక్రుద్దీన్,స్వామి, వ్యాయమ దర్శకుడు కొండపలుకుల కోటేశ్వరరావు, అభినందించారు.ఉమ్మడి జిల్లా స్థాయిలో పాల్గొని, రాష్ట్రస్థాయిలో పాల్గొని పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సింగు సత్తయ్య విద్యార్థులను అభినందించారు.



# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన నాయకులు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ అభిమాన నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఇటీవలే ప్రజలు జ్వరాల వల్ల రక్తకణాలు తగ్గిపోవడంతో బాధపడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అందులో తమ నాయకుడి జన్మదిన సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు భీమారం మండల కేంద్రానికి చెందిన స్వామి రెడ్డి,ఒడ్డాడు మాజీ సర్పంచ్ గంగాధర్,వెంకటరావుపేట సీనియర్ నాయకులు సయ్యద్,చాంద్‌పాషా, గోవిందారాంపేట నరహరి,మధు తదితర నాయకులు తమ అభిమానాన్ని రక్తదానం చేసి చాటుకున్నారు.రక్తదానం చేసిన వారిని కార్యకర్తలు, నాయకులు,హాస్పిటల్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి,భీమారం మండలం అధ్యక్షులు ఏనుగు రమేష్‌రెడ్డి,సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా ప్రభాకర్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకి ఇల్లెందుల ప్రభాకర్ బుధవారం ప్రిన్సిపల్‌గా బాధ్యతలను స్వీకరించారు. మోడల్ స్కూల్‌లో గత 11 సంవత్సరాలుగా బదిలీలు లేని కారణంగా ఇటీవల ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించింది. అందులో భాగంగా మహా ముత్తారం నుంచి ప్రభాకర్ ఇక్కడికి బదిలీపై వచ్చి ప్రిన్సిపల్ గా బాధ్యతలను స్వీకరించారు. ఆయనతోపాటు మరి మహేష్, ఆకుతోట నరేష్, ఆకు రాజేందర్, స్వర్ణలత, ఉజ్వల, బొల్లంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నూతనంగా చేరారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన


ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు బుధవారం ఎర్దండి గ్రామంలో కళాశాలకు గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారికి అవగాహన కల్పించారు. కళాశాలకు నిత్యం హాజరు కాకపోవడం వల్ల వారి హాజరు శాతాన్ని యూనిట్ టెస్టులలో వచ్చిన మార్కులను వివరించి ప్రతిరోజు కళాశాలకు తమ పిల్లలను పంపవలసిందిగా కోరారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి చదువుకొని మంచి భవిష్యత్తును పొందాలని విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సంజీవ్ తెలిపారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,మాజీ ఎంపిపి భీమ సుజాతల మనుమడి నామకరణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని బాబును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,మల్లన్నపేట కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బేర కిషోర్,లంబ లస్మయ్య,సిద్దెంకి రమేష్,బండారి గంగాధర్,కుడుకల గంగరాజాం,మండల నాయకులు పాల్గొన్నారు.

## గణపతి ఆకారంలో పొప్పడి కాయ

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ తాటిపల్లి గ్రామంలో నవరాత్రుల పూజలు అందుకొని నిమజ్జనం తరువాత తాటిపెల్లి తోటలో పొప్పడి చెట్టుకు గణపతి ఆకారంలో లభ్యమైనది.గణపతి ఆకారంలో ఉన్న పొప్పడి పండును చూడ్డానికి ఊరి గ్రామస్తులు,కాలనీవాసులు తరలివస్తు న్నారు. దర్శించుకోవడం జరిగింది.ఈ గణే శుడు ఆకారంలో ఉన్న పొప్పాయి పండు మాకు లభించడం దర్శించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం ఇస్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బైరం సుగుణ,అందే లక్ష్మి,చిర్ర నర్సయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం రోజున మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్‌గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొక్కుల జలేందర్,నేరెళ్ల మహేష్,ఒర్సు విజయ్,మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పురోహితుల వినాయక నిమజ్జనం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో పురోహితులు తమ నిలయంలో కొలువుదీరిన గణనాథునికి ఘనంగా వీడుకోలు పలికారు. నవరాత్రుల రోజు లలో అంగరంగ వైభ వంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి చిట్టచివరి వినాయకునిగా బొజ్జ నాయకునికి పురోహితులు డప్పు మేళాల మధ్యన చెప్పుల మధ్యన శాస్త్రోక్తంగా సంగీత మేళాల మధ్యన నాట్యమాడుతూ గంగమ్మ ఒడిలో ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల అర్చకులు మధుకుమార్ ఆచార్యులు,శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అజయ్,ఆడెపు వెంకటేష్,భీమన్న రవి,పూర్ణచందర్,మధుగంగాధర్‌వెంకటేష్,బీర్‌పూర్ మండల ప్రజలు తుంగూర్ యువకులు కమ్మునూర్ ప్రజలు తండోపతండాలుగా పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## మెట్‌పల్లిలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ

మెట్‌పల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమియోద్దీన్ ఆదేశాల మేరకు మెటుపల్లి పట్టణంలోని ప్రైవేటు ఆసు పత్రులను మండల వైద్యాధికారి డా॥ ఎల్లాల అంజిత్ రెడ్డి బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు ఆసు పత్రులలో మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రికార్డ్స్ మెయింటెన్ చేస్తున్న వాటిని పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో ఫీజుల వివరాలకు సంబంధించిన పట్టికను డిస్పే చేశారా, బయో వేస్ట్ మేనేజ్మెంట్ తదితర విషయాలను తనిఖీలో పరిశీలించారు. అనంతరం సీజనల్ వ్యాధులతో ఆసుపత్రులకు వస్తున్న వారి వివరాలను ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులకు సంబంధించిన రోగుల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు వివరాలు అందించాలని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో రమేష్, హెల్త్ సూపర్వైజర్ అచ్యుతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో 46 మంది, మండలంలోని వేంపేట్, మేడిపల్లి, సత్తక్కపల్లి, రాజేశ్వర్‌రావు పేట, చర్ల కొండాపూర్, బండలింగాపూర్, విట్టంపేట్, జగ్గసాగర్, ఆత్మనగర్, ఆత్మకూర్, వెల్లుల్ల గ్రామాలకు చెందిన 21 మంది లబ్దిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. పట్టణంలో రూ. 46,05,336/- మండలంలో రూ. 2,102,310/- విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారుల గ్రామాలకు వెళ్లి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపి రెడ్డి, అనిరెడ్డి మారుతి, పీసు తిరుపతి రెడ్డి, ఆరేల్ల రాజా గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవపై విద్యార్థుల మానవహారం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించ నున్న స్వచ్ఛతా హీ సేవా లో భాగంగా బుధవారం కోమటి కొండాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహ కూడలి వద్ద విద్యార్థులచే మానవ హారం నిర్వహించి, స్వచ్ఛతపై పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతాహీ సేవా 2024ను స్వభావ్ స్వచ్ఛతా – సంస్కార్ స్వచ్ఛతా 2024 థీమ్‌గా ప్రకటించిందని, ఈ సందర్భంగా ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ సంచుల వాడకం గురించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత, అమ్మ ఆదర్శ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సరిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బక్కూరి రాధిక, ఉపాధ్యాయులు రాజేష్, విశాల్, కుమారస్వామి, అంగన్వాడి కార్యకర్త స్వరూప పాల్గొన్నారు.

# రాహుల్‌పై వ్యాఖ్యలను నిరసిస్తూ తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా-రాస్తారోకో**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని బీజేపీ నాయకులు తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు బుధవారం సాయంత్రం గంభీరావుపేట మండలం గజసింగవరం స్టేజిలోని సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు అహంకార ధోరణితో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడితే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. బీజేపీ నాయకులకు దేశ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఉపయోగపడే పనులపై దృష్టి పెట్టాలన్నారు. బీజేపీ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ వర్మరాములు, నాయకులు పిట్ల వెంకటి, బోన్ల సత్తయ్య, పోతు దేవయ్య, గంగయ్య, వీరకుప్పల రవి, సతీష్ నాయక్, రమేష్ నాయక్, మహేష్ నాయక్, సత్యంలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలంతా కులభేధం లేకుండా సమరసతా భావంతో జీవించాలి

**- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ**

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రజలంతా కులభేధాలకు లేకుండా సమరసతాభావంతో జీవించాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చిలుకూరు బాలాజీ శివార్చకులు సురేష్ ఆత్మారం మహారాజ్ ఆధ్వర్యంలో సాగిన 18వ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలందరూ కులభేదం లేకుండా సమరసత భావంతో జీవించాలని అన్నారు. కుటుంబాలలో మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించే ప్రయత్నం తల్లిదండ్రులు చేయాలని అన్నారు. అడవులను పరిరక్షిస్తూ మొక్కలు పెంచుతూ ప్లాస్టిక్ రహిత వాతావరణం నిర్మాణం చేయాలని కోరారు. దేశభక్తి, దైవ భక్తిని పెంచుకొని సమాజహితం కోసం పనిచేయాలని,



మాతృభూమిని రక్షించుకుంటూ దేవాలయాల కేంద్రంగా భజన, సామూహిక భోజనం, ఇతిహాసాలను తెలిపే సత్సంగ ప్రవచనాలు జరగాలని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ 15 కిలోమీటర్ల కొండగట్టు గిరి ప్రదక్షిణ లో సుమారు 75 మంది కి పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ గిరి ప్రదక్షిణ లో ఒక కుక్క కూడా భక్తులతో పాటు 15 కిలోమీటర్లు నడవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇది భగవంతుని కృపా విశేషంగా భక్తులు చెప్పుకున్నారు. ఈ కుక్క గత నాలుగు, ఐదుసార్లు గా పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.

# మోదీ దిష్టి బొమ్మ దహనం

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలోని వరంగల్ - కరీంనగర్ రహదారి పైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హజరై మాట్లాడుతూ... ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ని బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేసినప్పటికి ప్రధానమంత్రి మోదీ కానీ, హోంశాఖ మంత్రి అమిత్ షా కనీసం స్పందించకపోవడాన్ని ఖండిస్తూ వారి వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు రాహుల్ గాంధీ పై చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరీంద్ర స్వామి చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, నాయకులు గట్టు తిరుపతి, నాంపల్లి తిరుపతి, చంద్రమౌళి, పల్లె పాపిరెడ్డి, బండారు తిరుపతి, నిస్సా ముద్దీన్, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**- ఎంపిడివో భీమేష్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

నేడు గురువారం 12 గంటలకు మండల పరిషత్ కార్యాలయం లో గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తం ముసాయిదా ఓటర్ల జాబితా పై అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం ఏర్పాటు చేయడమైనదని, కాబట్టి ఈ సమావేశానికి అన్ని రాజకీయ పక్షాల అధ్యక్షులు, కార్యదర్శి హాజరుకావాలని ఎంపిడివో భీమేష్ బుధవారం ఒక ప్రకటలో కోరారు.

# రామన్నపల్లె గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 14వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం, నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# పుట్ట గొడుగుల పెంపకంపై ప్రత్యేక శిక్షణ

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ శివారులోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో వివిధ రకాల పుట్ట గొడుగుల పెంపకం, వాటి నిర్వహణ గురించి శిక్షణ తరగతులను చేపట్టనున్నట్లు మష్‌రూమ్ ప్రొడక్షన్ ఎఐఎల్‌పి డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ ఫెథాలజీ డాక్టర్ జె.రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో ముత్యపు చిప్ప, పాల పుట్ట గొడుగులు ఎలా సాగు చేయాలో క్లుప్తంగా వివరించి, శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే వారిచే స్వయంగా స్పాన్ తయారీ, బెడ్ తయారీ వంటివి చేయించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు వెంటనే ఈ 7989602365, 8179586948 నెంబర్‌కు సంప్రదించి రిజిస్టర్ కావాలని, శిక్షణ తరగతులు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు.




# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. పలువురు నాయకులు ఘనంగా శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, అకునూరి బాలరాజు,గడ్డం నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుల నిమజ్జనం

**-నృత్యాలు డప్పుచప్పుళ్లతో శోభయాత్ర**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



విఘ్నాలు తొలగించే వినాయకుల నిమజ్జనం బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగింది. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకున్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక సమాజ్ చెరువులో నిమజ్జనం చేశారు. అలంకరించిన ప్రత్యేక వాహనాలపై మంటపాల నిర్వాహకులు నృత్యాలు, పాటలు, భాజభజేంత్రీల మధ్య విఘ్ననాయకులకు ఘనంగా వీడ్కోలు పలికారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# పిల్లలకు వైద్య పరీక్షలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలో బుధవారం మూడెళ్ల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురి పిల్లలకు ఎనీమియా, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, తీసుకునే ఆహారంపై పట్ల పలు జాగ్రత్తలు వివరించారు. ఎంఎల్‌హెచ్ శివాని, ఎఎన్ఎం వాణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు జ్యోతి, సుమలత, అంగన్‌వాడి టీచర్లు సిద్దేశ్వరి, మంగమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు సిద్ధం





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా ఆసుపత్రిని ఆకస్మిగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థో పెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ 4లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణమవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలోని డెంటల్ ఓపిని కూడా పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, ఆర్థో పెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లున్నారు.

# డాక్టర్లు అందుబాటులో ఉండాలి

**- వారి వారి డిపార్ట్మెంట్లకు సేవలందించాలి**

**- వైద్యులు షిఫ్టులు వారీగా పకడ్బందీగా పనిచేయాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్, మాత శిశు ఆసుపత్రుల్లో బిల్డింగ్స్ సర్వీసెస్, ఇంప్రూవ్మెంట్ చేయాలని, కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం అధికారులకు సూచించారు. షిఫ్టుల వారీగా పిఆర్‌వోలను నియమించి గర్భిణీ స్త్రీలకు సేవలను పెంపొందించాలని సూచించారు. హాస్పిటల్‌కు వచ్చి పేషెంట్లు పట్ల ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సేవలను నిరంతరం అందించాలని తెలిపారు. డాక్టర్ అందుబాటులో వారు వారి డిపార్ట్మెంట్ల వారిగా సేవలను పెంపొందించాలని మెరుగైన వైద్యం సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ డాక్టర్. ఎల్. రాములు, ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి, డివోఎస్ ఆర్ఎమ్‌డిఎస్ డాక్టర్ సుమన్‌రావు, ఆర్ఎంవో డాక్టర్ ఎండి యాకూబ్‌పాషా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 20వ స్థాపన వార్షికోత్సవాన్ని 21నుండి.. అక్టోబర్ 20వరకు ఘనంగా నిర్వహించుకోండి

## భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పిలుపు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) 20వ స్థాపన వార్షికోత్సవాన్ని సెప్టెంబర్ 21నుండి అక్టోబర్ 20వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమరోత్సవాలు జరుపుకోవాలంటూ రాష్ట్ర మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ బుధవారం విలేకరులకు పంపిన సుదీర్ఘలేఖలో ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో తలపెట్టిన అపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా రాజకీయ, సైనిక పోరాటాలలో విరోచితంగా తలపడి ఒడిద్దాం పిఎల్జిఏ విప్లవ ప్రజానీకం ఐక్యమై ప్రజాయుద్దానికి బలమైన పునాదిని వేద్దామంటూ జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు. సిపిఐ మావోయిస్టు పార్టీ ఏర్పడి 2024 సెప్టెంబర్ 21 నాటికి 20 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ రెండు దశాబ్దాల కాలంలో శత్రువు తలపెడుతున్న దాడులలో అనేక కష్టాలను, నష్టాలను తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఎదుర్కొన్నప్పటికి పీడిత ప్రజల విముక్తి కోసం కష్టాలకు ఓర్చి పనిచేస్తుందని తన లేఖలో పేర్కొన్నారు. అనేక త్యాగాలతో పాటు విజయాలను కూడా పార్టీ సాధించిందని, దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం ప్రజాయుద్ధంలో విరోచితంగా పోరాడుతున్న ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం కమాండర్లు యోదులకు పార్టీ శ్రేణులకు అర్పిసీలకు జైళ్లలో మొక్కవోని దీక్షతో ఎర్రపతకాలను ఎత్తి పడుతున్న సహచరులకు ఆయా రంగాలలో పోరాడుతున్న లక్షలాది మంది విప్లవ ప్రజానీకానికి నూతన సమాజాన్ని కోరుకుంటున్న ప్రజాస్వామికవాదులకు ప్రగతిశీల శక్తులకు మనస్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలుపుతూ మవోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమరోత్సహంతో గ్రామాలలో, పట్టణాలలో వీధివీధిన జరుపుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జన్మదిన వేడుకలను జరుపుకోవాలని తన లేఖలో పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో జరుపుతున్న అపరేషన్‌లో ప్రజాయుద్దానికి బలమైన పునాదులు వేద్దామని తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ఉద్యమాలు నిర్మూలించడంలో గణనీయమైన అనుభవాన్ని పార్టీ సంపాదించిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక సామ్రాజ్యవాద అనుకూలంగా అమలుచేస్తున్న ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేక ఉద్యమాలు చేపట్టిందని, రాష్ట్రంలో రాజ్యువిద్యకు వ్యతిరేకంగా పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం ఉద్యమించిందని తన లేఖలో పేర్కొన్నారు. మైనింగ్‌కు, ఒపెన్ కాస్టులకు అభయారణ్యాలకు వ్యతిరేకంగా సింగరేణి ప్రైవేటీకరణకు హరితహారం పేరుతో ప్రభుత్వ ఆదివాసీల పోరు భూమిలో కబ్జా పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఉద్యమాలకు అసంఘటిత కార్యక్రమాలకు నాయకత్వం వహించిందని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం మావోయిస్టు పార్టీ ప్రధాన భూమిక పోషించందని, మావోయిస్టు నేత జగన్ తన లేఖలో వివరించారు. రైతు కూలీ కార్మిక నిరుద్యోగ సమస్యలపై రెండు దశాబ్దాల కాలంలో పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్రంలో పాలకుల దోపిడి విధానాలకు ప్రజా ఉద్యమాలు అడ్డంకిగా మారడంతో మావోయిస్టుల అనిచివేతకు ప్రభుత్వం పునుకుందన్నారు. 2047వరకు దేశంలో బ్రాహ్మణీయ హిందూత్వ రాజ్యాన్ని నిర్మించే లక్ష్యంతో 2022 అక్టోబర్ ఆక్టోబర్‌లో సూరజ్‌కుండ్ వ్యూహాత్మకంగా యోజనను రూపొందించి అమలు చేస్తున్నారని మావోయిస్టు నేత తన లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగానే నేడు అపరేషన్ కగార్ పేరుతో అమనావీయమైన సైనిక అభియాణ్ కొనసాగుతున్నారని ఈ ఆపరేషన్‌లో యడాదిలో దేశవ్యాప్తంగా 150మందికిపైగా మవోయిస్టు పార్టీశ్రేణులు గెరిల్లా యోదులు ప్రజలు ప్రాణాలర్పించారని తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మూడు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ రెండు సార్లు అధికారాలను చేపట్టి కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిపాలనలో అనేక మంది విప్లవకారులను హత్యచేసారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. 2023 డిసెంబర్‌లో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 9నెలల గడవకముందే 10మంది మావోయిస్టులను పొట్టన పెట్టుకున్నారని, మొలుగు వెంకటాపూరం అడవుల్లో దామెరతోగు అడవుల్లో ప్రభుత్వం హత్యలకు పాల్పడుతున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. అమరులు నడిచిన బాట మరింత ఎరుపెక్కిందని దీర్ఘ కాలిక ప్రజాయుద్ధ బాటలో అమర వీరుల ఆదర్శ బాటలో కమ్యూనిస్టు పార్టీ విలువలు మనందరికి స్ఫూర్తినిచ్చాయన్నారు. ప్రజాయుద్ధంలో అమరులైన వీరులకు తలవంచి విప్లవజోహార్లు అర్పిస్తున్నట్లు వారి కన్న కలలను నిజం చేయడానికి మరింత కలిసికట్టుగా పోరాడుతున్నామని జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించే విప్లవ ప్రతిఘాతుక పథకాన్ని ఓడించడానికి ప్రజలంత ఐక్య ఉద్యమాలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న రాజ్యాహింసకు వ్యతిరేకంగా పోరాడాలని పౌరప్రజాస్వామిక హక్కులను రక్షించుకోవాలంటూ మవోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన సుదీర్ఘ లేఖలో వివరించారు.

# సిరిసిల్లను టిబి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**- జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్**



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** సిరిసిల్లను టిబి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని టిబి అలెర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం బోయినిపల్లి మండలం విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి నివారణ పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అధిక సంఖ్యలో కేసులు మన ఇండియాలోనే నమోదు అవుతున్నాయని, దీని ద్వారా మరణాల సంఖ్య కూడా అధిక సంఖ్యలోనే జరుగుతున్నాయని, టిబి అనే మహమ్మరిని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో 5 జిల్లాలను ఎంపిక చేసిందని, అందులో సిరిసిల్ల జిల్లా కూడా ఒకటని అన్నారు. అయితే టిబి బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టిబి ఛాంపియన్ గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి వారి ద్వారా వ్యాధీ నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత, పిహెచ్ శశికళ, సూపర్‌వైజర్స్ అరవింద్, కృప, ఏఎన్ఎం క్షేమలత, సునీత, ప్రేమలత, పద్మ, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కోరుట్ల గురుకుల విద్యార్థులు



**కోరుట్ల, ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్‌లో గల సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ, పీఈటీ అజయ్, జగన్‌లు తెలిపారు. పాఠశాలకు చెందిన మధు అనే విద్యార్థి 2వందల మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచాడు. రిశ్వంత్ వెయ్యి మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మధు, రిశ్వంత్‌లను ప్రిన్సిపాల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, మానసలు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు.

# స్వచ్ఛతాహీ సేవ పై విద్యార్థుల మానవహారం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న స్వచ్చతా హీ సేవా లో భాగంగా బుధవారం కోమటి కొండాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహ కూడలి వద్ద విద్యార్థులచే మానవహారం నిర్వహించి, స్వచ్ఛతపై పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతాహీ సేవా 2024ను స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా 2024 థీమ్‌గా ప్రకటించిందని, ఈ సందర్భంగా ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ సంచుల వాడకం గురించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత, అమ్మ ఆదర్శ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సరిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బక్కూరి రాధిక, ఉపాధ్యాయులు రాజేష్, విశాల్, కుమారస్వామి, అంగన్వాడి కార్యకర్త స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ కార్యకర్తలకు మోదీ బర్త్‌డే 'తోఫా'

- ఎంపీ ఎన్నికల్లో 80 శాతానికి పైగా ఓట్లు నమోదు చేసి నోళ్లకు బండి 'ప్రజాస్వామ్య కానుక'
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అత్యధిక పోలింగ్ నమోదు చేయించాలని పిలుపు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త :





దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ కార్యకర్తలకు ప్రజాస్వామ్య కానుకను అందించారు. అదేమిటంటే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 80 శాతం అంతకంటే ఎక్కువ పోలింగ్‌ను నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను గుర్తించి ఘనంగా సన్మానించారు. నగదు ప్రోత్సాహకాన్ని సైతం అందించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో గత కొంతకాలంగా ఎన్నికల పోలింగ్ శాతం నానాటికి పడిపోతుండటంతో ఒకవైపు ఎన్నికల సంఘం ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ మహా నగరాలు, పట్టణాల్లో పోలింగ్ శాతం 50, 60 శాతం దాటడం లేదన్నారు. ఇది గమనించిన బండి సంజయ్ మొన్నటి ఎంపీ ఎన్నికల సందర్భంగా మీకు నచ్చితే ఏ పార్టీకైనా ఓటేయండన్నారు. కానీ తప్పనిసరిగా ఓటు మాత్రం వేయండి. అని పిలుపునిచ్చారు. అదే సమయంలో బీజేపీ కార్యకర్తలకు బంపర్ ఆఫర్ ఆయన ప్రకటించారు. నా పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఏ పోలింగ్ బూత్‌లో నైతే 80 శాతం అంతకుమించి ఓట్లు పోలవుతాయనే ఆ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల నగదు ప్రోత్సాహకంతో పాటు ఘనంగా సత్కరిస్తా అని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాల అనంతరం ఏ పోలింగ్ బూత్‌లో 80 శాతానికి పైగా ఓట్లు పోలయ్యాయనే వివరాలను సేకరించారు. ఒకటి రెండు కాదు.. ఏకంగా 222 పోలింగ్ బూత్‌లలో ఏకంగా 80 శాతం అంతకంటే ఎక్కువ ఓటింగ్ నమోదైనట్లు జాబితా రూపొందించారు. కొన్ని పోలింగ్ బూత్‌లలో బీజేపీకి తక్కువ ఓట్లు పోలైనట్లు గుర్తించినప్పటికీ వాటిని కూడా ఈ జాబితాలో చేర్చారు. నరేంద్రమోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బీజేపీ పక్షం రోజుల పాటు సేవా పక్షాడ పేరిట అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే బుధవారం సాయంత్రం కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో ఆయా పోలింగ్ బూత్ కమిటీ సభ్యులందరినీ పిలిపించి వారిని ఘనంగా సన్మానించారు. నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. బీజేపీ కార్యకర్తల కష్టం ఫలితంగానే తన పార్లమెంట్ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక ఓట్లు పోలయ్యాయన్నారు. గత ఎన్నికల్లో తనను ఓడించాలని కేసీఆర్, రేవంత్‌రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కువసార్లు పర్యటించారని, అయినప్పటికీ కార్యకర్తల శ్రమ ఫలితంగా 2లక్షల 20 వేలకు పైగా మెజారిటీ వచ్చిందన్నారు. వాస్తవానికి దేశంలో ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ కూడా పోలింగ్ శాతం పెంపుకుపై పెద్దగా దృష్టి సారించలేదన్నారు. తమపార్టీ అభ్యర్థి గెలిస్తే చాలనే భావనతో ప్రచారం చేసిన సందర్భాలే అనేకం ఉన్నాయన్నారు. కానీ ఏ పార్టీకైనా ఓట్లేయండి, కానీ ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ బండి సంజయ్ పిలుపు నివ్వడమే కాకుండా అత్యధిక ఓటింగ్ నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను నగదు ప్రోత్సాహంతో ఘనంగా సన్మానించి సరికొత్త సాంప్రదాయానికి తెరదీశారు. భవిష్యత్తులోనూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ మీ పోలింగ్ బూత్ పరిధిలో అత్యధిక ఓట్లు పోలయ్యేలా చేసి కరీంనగర్ పార్లమెంట్‌ను దేశంలోనే అగ్రభాగాన నిలపాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# కరీంనగర్ వార్త

## తెలంగాణ వీర చరిత్ర ప్రజాపాలనతో కనుమరుగు



చిగురుమామిడి, ప్రభాతవార్త : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, పేద, బడుగు, బలహీన వర్గాలు సమిష్టిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువుల అణిచివేతలకు, దోపిడీలపై జరిపిన పోరాటం ఇది. ఈ పోరాటంలో దొడ్డి కొమురయ్య లాంటి ఎంతో మంది వీరుల వీర మరణం, కమ్యూనిస్టుల నాయకత్వంలో గెరిల్లా యుద్ధ తంత్రంతో 3000లకు పైగా గ్రామాలు విముక్తం కాబడ్డాయి. ఇంత గొప్ప చరిత్ర ఉన్నటువంటి సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపకుండా, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా అభివర్ణించడం చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని, వీరితో బాటుగా కమ్యూనిస్టు నాయకులు నిన్నటి ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యంగా చిగురుమామిడి మండల ప్రజలు గమనించవల్సిందిగా భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తేజస్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :



10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ సౌత్ జోన్ చాంపియన్ షిప్ 2024 పోటీలు, కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియం వేదికగా ఈ నెల 14న జరుగగా అందులో తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ (కొత్తపల్లి) నుంచి విజేతలుగా నిలిచినా విద్యార్థులను ఆ కళాశాల చైర్మన్ సి.హెచ్. సతీష్ రావు అభినందించారు.. పోటీల్లో ఎమ్. ప్రేమ్‌కుమార్ అండర్ 18 విభాగంలో 1000 మీటర్ల (1కెయం) పరుగు పందెం, షాట్ పుట్ రెండింటిలోను మొదటి స్థానంలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా పి.రామ్‌చరణ్ అండర్ 18 లాంగ్ జంప్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచాడన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఈనెల 19, 20వ తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా హైదరాబాద్‌లో జరగబోయే స్టేట్ మీట్‌లో పాల్గొననున్నారని తెలిపారు.

## ఘనంగా వాసవి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఆవునూరి శంకర్ నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను మాల్ యాజమాని ఆవునూరి శంకర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# తుమ్మేటి మృతి తనను కలిచివేసింది

### -కన్నీంటి పర్యాంతమైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులలో ఒకరైన తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి తనను ఎంతగానో కలిచివేసిందని, తమది 36 సంవత్సరాల బంధమని, రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నాకు ఎంతో చేదోడు.. వాదోడుగా ఉండవల్సిన ఈ సమయంలో సమ్మిరెడ్డి లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం రాత్రి జమ్మికుంట పట్టణంలోని మాజీ మార్కెట్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత సమ్మిరెడ్డి ఇంటికి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు సమ్మిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సమ్మిరెడ్డి భార్య, కుమారుడు, కూతురు, ఆయన అన్నదమ్ములను వారు ఓదార్చారు. అనంతరం సమ్మిరెడ్డి సంతాప సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 1990నుండి హైద్రాబాద్ గాంధీ భవన్‌లో అన్నదమ్ముల్లా కలిసి పనిచేసామని, మంచి మిత్రుడిని కోల్పోయానని, మహేష్‌కుమార్‌గౌడ్ కన్నీంటిపర్యాంతమయ్యారు. తాను టిపిసిసి అధ్యక్షుడిని అయ్యాక రెండు సార్లు కలుసుకున్నామని, తనకు ఎద్దైన బరువు బాధ్యతలు అప్పగించాలని సమ్మిరెడ్డి కోరడం జరిగిందని, రాష్ట్ర టిపిసిసి మీడియా కన్వీనర్‌గా గతంలో ఆయన చేసిన పదవిని తనకు ఇవ్వడానికి మాట ఇచ్చానని, అంతలోనే మాయమైపోయాడని బావోద్వేగానికి గురయ్యాడు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒక మిత్రునిగా సమ్మిరెడ్డి కుటుంబానికి అన్ని విధాల అండదండగా ఉంటామని మహేష్ కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సమ్మిరెడ్డి మృతికి రెండు నిమిషాల పాటు అందరితో మౌనం పాటింపజేసారు. సమ్మిరెడ్డి అమర్ రహే.. అంటూ పొన్నం ప్రభాకర్ నినాదం చేయడంతో నాయకులు, కార్యకర్తలు బావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, మాజీ జడ్పి చైర్మన్ ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపి రాజయ్య, టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, యండి సలీం పాషా, యగ్గని శ్రీనివాస్, సుంకరి రమేష్, సాయిని రవి, పొనగంటి మల్లయ్య, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, తొటం రవీందర్, అశోక్‌రెడ్డి, దిడ్డి రామ్మోహన్, పూదరి రేణుక శివకుమార్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తుమ్మేటి కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మృతి పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తీవ్ర సంతాపాన్ని తెలిపారు. బుధవారం జమ్మికుంటలో తుమ్మేటి సమ్మిరెడ్డి ఇంటికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజాజీవితంలో 35 సంవత్సరాల పాటు కలిసిమెలిసి పనిచేసిన సమ్మిరెడ్డి మృతి బాధకరమన్నారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని బండి సంజయ్ అన్నారు. సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, బిజెపి జిల్లా మోర్చా నాయకులు ఆకుల రాజేందర్‌లతో పాటు పలువురు బిజెపి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక పై ఎస్సార్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సదస్సు



**కమలాపూర్, ప్రభాత వార్త:**
ఎస్సార్ అగ్రికల్చర్ యూనివర్సిటి, విద్యార్థులు కమలాపూర్ గ్రామ సమస్యల విశ్లేషణను అందజేశారు. బుధవారం పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద విద్యార్థులు కమలాపూర్ గ్రామ రైతుల సమస్యలను విశ్లేషణను అందించారు. విద్యార్థులు కమలాపూర్ గ్రామం యొక్క దృశ్య ప్రాతినిధ్యాన్ని ప్రదర్శించారు. స్థానిక రైతులు, ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపారు. వాటి పరిష్కార మార్గాలను ప్రతిపాదించారు. రైతులు ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుండి అధిక వడ్డీ రుణాలు, ఆర్థిక భారాలకు గురవుతున్నారు. సంస్థాగత క్రెడిట్ యాక్సెస్ లేకపోవడం ఎదుర్కొంటున్నారు. తగినంతా ప్రభుత్వ మద్దతు లేదని వివరించారు. నీటి కొరత, నీటి పారుదల సమస్యలు, పంట వైఫల్యం, తెగులు నిర్వహణ వంటి సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నట్లు వారు వివరించారు. విద్యార్థులు పరిష్కారాలను కూడా ప్రతిపాదించారు. సహకార బ్యాంకులు, గ్రామీణ రుణ వ్యవస్థలను బలోపేతం చేయడం ప్రభుత్వ సబ్సిడీలు, మద్దతును పెంచడం, నీటి పారుదల మౌళిక సదుపాయాలను మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రైతు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వంటి పరిష్కారాలను వారు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రుశ్విత్, రవి, వరుణ్ యాదవ్, నూతన్ ఆర్య, వర ప్రసాద్, లోకేష్ నాయక్, ఏవో కమలాపూర్ లక్ష్మారెడ్డి, ఏఈవో రహీం, ఆర్ఎడబ్ల్యూ ఏపి సమన్వయకర్త శ్రీకర్ లు పాల్గొన్నారు. కాగా డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి. భూపాల్ రాజ్ విద్యార్థులను కొనియాడారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు

### సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు

### ఏఎస్పి శేషాద్రిని రెడ్డి



**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసినట్లు ఏఎస్పి శేషాద్రిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జన వేడుకలు ఎంతో వైభవంగా, ప్రశాంతంగా జరిగాయని, సహకరించిన మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ, అగ్నిమాపక, ఇతర అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి, సహకరించిన వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులకు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులకు, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నామని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## టాన్స్‌ఫార్మర్లు బంద్ చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

### సమాచారం లేకపోతే ప్రమాదాలు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
గత వారం రోజులుగా ఎండలు అధికంగా ఉండడంతో పొలాలు ఎండుతున్నాయి. నిరంతర విద్యుత్ సరఫరా ఉన్న వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండల కేంద్రం కేశవపట్నం గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వెనుక గల ఏజీయల్ డిటిఆర్, ఎస్ఎస్ 24, 38 వ్యవసాయ బావులకు మంగళవారం రాత్రి నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కాగా కొందరు రైతులు సంబంధిత లైన్‌మెన్, జెఎల్ఎం లకు సమాచారం ఇచ్చారు. వెంటనే జెఎల్ఎం ఆదిబాబు ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు చేరుకొని పరిశీలించారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఆఫ్ చేసి ఆన్ ఆఫ్ హ్యాండిల్ వద్ద చెట్ల కొమ్మలు చెక్కిపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు, మరమ్మత్తుల విషయమై తమకేమీ సమాచారం లేదని, ట్రాన్స్‌ఫార్మర్లను ఆఫ్ చేయడంలో మతలబుపై ఆరా తీశారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో లైన్‌మెన్ శ్రీనివాస్ అనుమతితో ఎల్సి తీసుకోని ట్రాన్స్‌ఫార్మర్లు ఆన్ చేసి విద్యుత్ సరఫరా అందించారు. గతంలోను ఇక్కడ గత రెండు నెలలో ఇలాంటి సందర్భాలు జరిగాయని, మరమ్మత్తుల కోసం తమకు సమాచారం అందించిన వెంటనే హాజరవుతామని తెలిపారు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేస్తే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు. ఎలాంటి సమాచారం, అనుమతులు లేకపోవడంతో ఆకతాయిల పనేనని గుర్తించారు. శాఖపరంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నామని, డిటిఆర్ పరిధిలోని రైతులు సహకరించాలని కోరారు. రైతులు మార్క సత్తయ్య, శ్రీకాంత్, తోటరాజు, సత్యం, విజేందర్ రెడ్డిలు ఉన్నారు.

## బాధిత కుటుంభాలకు ప్రభుత్వ విప్ పరామర్శ



**పెగడపల్లి- ప్రభాతవార్త :**
మండలంలోని దేవికొండ గ్రామానికి చెందిన ధర్మపురి నియోజకవర్గ తెలంగాణ జన సమితి పార్టీ ఇంచార్జ్ రామగిరి సంతోష్ తల్లి సత్తమ్మ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, ల్యాగలమర్రి గ్రామానికి చెందిన ఉప్పులేటి గంగవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాడ సానూభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శులు గోగూరి సతీష్ రెడ్డి, చాట్ల విజయ భాస్కర్, నాయకులు కడారి తిరునతి, చెట్ల కిషన్, లైశెట్టి శంకరయ్య, ఎడ్ల రాజయ్య, తడగొండ లక్ష్మణ్, నీరటి రాజ్‌కుమార్, తాడూరి రాము, ఆరెల్లి గంగయ్య, కల్లెపెల్లి రాజు, తిరుపతి, ఉమ్మెంతుల పాపిరెడ్డి, లచ్చిరెడ్డి, బెక్కం రాము తదితరులు ఉన్నారు.




## ఆర్థిక సహాయం అందజేసిన మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మిత్ర యువజన సంక్షేమ సంఘం సభ్యులు తెప్ప రాజు (అఫ్జల్) కు బుధవారం నివాళులు అర్పించారు. గూడూరు గ్రామానికి చెందిన రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సంఘీభావ సూచికంగా అసోసియేషన్ సభ్యులు రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. సమిష్టిగా సభ్యులు రాజు కుటుంబానికి అవసరమైన సమయంలో ఆదుకోవడానికి రూ. 10వేలను అందజేశారు. మిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సమాజ అభివృద్ధి, పరస్పర మద్దతును ప్రోత్సహించడంలో తోటి స్నేహితుడి కుటుంబానికి ఆసరాగా తన వంతు సహాయాన్ని చేసి అంకిత భావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



గంజి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అంబేద్కర్ విగ్రహం వద్ద వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గంజి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వార్డుల వారీగా ఓటరు జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశం

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వీణవంక మండలంలోని 26 గ్రామ పంచాయతీల వార్డుల వారి ఓటరు జాబితా పై మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులతో గురువారం వీణవంక మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో అభ్యంతర సమావేశం నిర్వహించబడుతుందని, దీనికి అందరూ హాజరై విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ బుధవారం తెలిపారు.

# నల్లబ్యాడ్జీలతో స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం నియోజక వర్గ స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ కళాశాల ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మద్దెల దినేష్, కార్పొరేటర్ ఐత శివ కుమార్, ఐక్య స్వచ్ఛంద సంఘాల వేదిక ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న మెడికల్ కళాశాలలో మహిళలపై వేధింపులను అరికట్టాలని, కామాంధులు రాష్ట్రంలోనే రామగుండం మెడికల్ కళాశాల పరువును తీస్తున్నారని అన్నారు. లైంగిక వేధింపులు జరుగుతున్న పట్టించుకోని కాంట్రాక్టర్, ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అదేవిధంగా మెడికల్ కళాశాల ఆవరణలో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 15 రోజుల్లో కార్మికులకు లాభాల వాటా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు 15 రోజుల్లో లాభాల వాటా ఇప్పించడం జరుగుతుందని యూనియన్ సీనియర్‌వైస్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 కృషి భవన్‌లో, బేస్ వర్క్‌షాప్‌లో ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలు పెర్క్ మీద ఇన్‌కంట్యాక్స్, సొంత ఇంటి కల, ఎన్ 1 స్లేడేస్, మహిళా ఉద్యోగుల రక్షణకు చర్యలు, పార్కింగ్ యార్డ్, టాయిలెట్స్, క్యాంటీన్ సదుపాయాలను త్వరలో యాజమాన్యంతో మాట్లాడి ఐఎన్‌టియుసి పరిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.అక్రమ్, ఐరెడ్డి సంపత్ రెడ్డి, పైడిపల్లి ప్రభాకర్, లింగమూర్తి, ఎట్టం కృష్ణ, సిహెచ్.ప్రసాద్, మార్కండేయ, భీముని సత్యనారాయణ, దశరథం, లక్ష్మణ్ రావు, చిలుముల అవినాష్ తదితరులున్నారు.

## ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా పరకాల ప్రశాంత్ గౌడ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎన్ఎస్‌యుఐ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షునిగా పరకాల ప్రశాంత్ గౌడ్ నియమితులయ్యారు. మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యుఐ రామగుండం నియోజక వర్గ అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ ఎన్ఎస్‌యుఐ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షునిగా పరకాల ప్రశాంత్ గౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ప్రశాంత్ గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



వసరలో బుధవారం సెయింట్ మేరీస్ స్కూల్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పై గోవింద రావుపేట మండల ఎంపీడీవో జవహర్ రెడ్డి అధ్యక్షతన సెయింట్‌మేరీ స్కూల్ కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో జవహర్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛతహి సేవా అవగాహన కల్పించారు. పిల్లలతో ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన గురించి ప్లాస్టిక్ వలన భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందో అన్న విషయం గురించి ప్లాస్టిక్ వలన జరుగు పరిణామాల గురించి ప్లాస్టిక్ వలన జరుగు పరిణామాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛత ప్రాధాన్యంపై అవగాహన కల్పించి క్విజ్ పోటీలను ఎస్ఎ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్స్‌లు పెట్టి ఉత్తీర్ణత పొందిన పిల్లలకు బహుమతులు అందించినారు. ఈ కార్యక్రమంలో పుజెం శరత్, శ్వేత, అంజుమ్, కుమార్, రాజు, తదితరులు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సిపి మద్దతు కోరిన మారుపేర్ల బాధితులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో మారుపేర్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కార్మిక వారసులు వారు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్‌కు జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్‌కు గోదావరిఖనిలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో బుధవారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం శ్రీధర్ యాదవ్, ప్రసన్న కుమార్‌లు మాట్లాడారు. సింగరేణి కార్మిక మారు పేరు సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఎన్‌సిపి మద్దతు వారికి ఉంటుందని, వారు చేసే పోరాటాలలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, మారుపేర్ల బాధితులు లక్క శ్రావణ్, మాచర్ల నవీన్ కుమార్, కాసు బీరయ్య, కె.రాజన్న, పొన్నం వెంకటేష్, చాట్ల సదానందం, శనిగరపు శ్రీనివాస్, వేగోలపు సునీల్ కుమార్, బుగ్గ అరుణ్ కుమార్, తిరుమల శ్రీనివాస్, బొమ్మక రాజయ్య, ఐలయ్య, సత్తన్న తదితరులున్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 15న కరీంనగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే కాంపిటీషన్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచిన స్మార్ట్ కిడ్స్ గోల్డ్ మెడల్స్‌ను సాధించిన మణిమాత్, ఆర్యన్, అద్విక, సిల్వర్ మెడల్‌ను సాధించిన హర్షవర్ధన్, యశ్వంత్, ప్రణవ్ చంద్ర, శ్రీహాన్,క్యాంస పతకాన్ని సాధించని అభిరామ్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మీనర్సయ్య తదితరులున్నారు.

## ఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

నాలుగు లేబర్ కోడ్లు, మూడు నేర చట్టాల సవరణ రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ స్కీం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని, అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నానుజయప్రదం చేయాలని కోరుతూ గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయం వద్ద బుధవారంవాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఛలో హైదరాబాద్‌లో భాగంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ప్రదర్శనగా వెళ్లి, ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, చిలుక శంకర్, బి.అశోక్, కొండ్ర మొగిలి, ఎం.దుర్గయ్య, ఎద్ద రవి కుమార్, తిప్పని రాంకీ, కె.ఎల్లయ్య, ఎం.కొమురయ్య, డి.రాజేశం, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పి.రమేష్, ఎస్.తిరుపతి, కె.ధర్మేందర్, ఐ.సాంబయ్య, కె.మల్లేశం, జనార్ధన్, సదానందం, రాయలింగు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన ముక్కెర సమిత, ముక్కెర సందీప్ గత శనివారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎంపిక పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సురేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేంద్ర కుమార్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సురేంద్ర ప్రసాద్, అధ్యాపకులు వారిని అభినందించి, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని జిల్లా పరిషత్ బాలుర స్కూల్‌లో చదువుకుంటున్న రంగంపల్లి 10వ వార్డుకు చెందిన జంపయ్య ఇటీవల మృతి చెందగా, తోటి విద్యార్థులు మానవత హృదయంతో స్పందించి తల్లిదండ్రుల ద్వారా10,600 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి దిలీప్, సుధాకర్, తోటి విద్యార్థులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాద్రీని అరెస్ట్ చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో పరారీలో ఉన్న



ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాద్రీని వెంటనే అరెస్ట్ చేయాలని అదనపు కలెక్టర్ అరుణ శ్రీకి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏబివిపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న అబ్దుల్ ఖాద్రీ, సదానందం ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థినీల పట్ల జరిపిన చర్యలను ఖండించారు. విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఇలా ప్రవర్తించడం సిగ్గు చేటని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు బండి రాజశేఖర్, రాసూరి ప్రవీణ్, అజయ్, అరవింద్, సాయితేజ, సందీప్ తదిరులున్నారు.

# సర్వీస్ పర్సనల్‌ల నియామకానికి నిధులు, నిబంధనలు విడుదల చేయాలి

**- ఎస్టియూ సభ్యత్వ నమోదు**

చొప్పదండి ప్రభాతవార్త:



అన్ని ప్రభుత్వ పాఠశాలలో సర్వీస్ పర్సనల్ నియామకానికి సంబందించిన నిబంధనలు నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ఆర్. శ్రీనివాస్, కట్ట రవీంద్రచారిలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఉపాధ్యాక్షులు పిన్నింటి తిరుపతిరావుతో కలిసి మండల పరిధిలోని రుక్మాపూర్, కాట్నపల్లి, గుమ్లాపూర్, రాగంపేట, ఆర్నకొండ, చొప్పదండి, భూపాలపట్నం, వెదురుగట్ట, చాకుంట పాఠశాలలో ఎస్టీయూ సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులకు సంఘ సభ్యత్వాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వీస్ పర్సనల్ నియమకాన్ని వేగవంతం చేయాలని పెండింగ్ డి ఏలు మంజూరి చేయాలని పిఆర్‌సి నివేదికను బహిరంగపరిచి మెరుగైన పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బదిలి అయి రిలీవ్ కాని టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని 317 బాదితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఅద్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్టా రవీంద్రచారి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు పిన్నింటి తిరుపతిరావు, నాయకులు లక్ష్మణాచారి, అన్వర్‌పాషా, తదితరులు పాల్గోన్నారు.

# ఆటలతో ఆరోగ్యవంతంగా జీవించేలా ముందడుగు వేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఆటలతో ఆరోగ్యవంతంగా జీవించేలా సింగరేణీయులు ముందడుగు వేయాలని అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 32వ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా డిపార్ట్‌మెంటల్ వాలీబాల్ పోటీలకు అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తమ దినచర్యలో భాగంగా రోజుల కనీసం ఒక గంట క్రీడామైదానంలో ఏదైనా ఒక ఆటలో నిమగ్నం అయితే ఉత్సాహంగా, ఉల్లాసంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సిహెచ్.పోశం తదితరులున్నారు.

# 15 రోజుల్లో లాభాల వాటా ముట్టేలా చూస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐఎన్‌టియు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు 15 రోజుల్లో లాభాల వాటా ముట్టేలా చూసే బాధ్యత ఐఎన్‌టియుసిదని యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి అన్నారు. జిడికె సిహెచ్‌పి 1లో ఐఎన్‌టియుసి నాయకులు వడ్డెపల్లి దాస్, కె.సదానందం ఆధ్వర్యంలో గణపతి దామోదర్ అధ్యక్షతన బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదానంగా పెర్క్ మీద ఇన్‌కంట్యాక్స్, సొంత ఇంటి కల, ఎన్ 1 ప్లేడేస్, మహిళా ఉద్యోగుల రక్షణకు చర్యలు, పార్కింగ్ యార్డ్, టాయిలెట్స్, క్యాంటీన్ సదుపాయాలను త్వరలో యాజమాన్యంతో మాట్లాడి ఐఎన్‌టియుసి పరిష్కరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు టైసన్ శ్రీనివాస్, గడ్డం కృష్ణ, పోచయ్య, మండ రమేష్, పుట్ట రమేష్, మల్లికార్జున్, ఎ.శ్రీనివాస్, నాగరాజు, సాగర్, శంకర్, బూర జగన్, ఆంజనేయులు, నయీం తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 2 అధికార ప్రతినిధిగా ఎస్.అనిల్ కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా పర్సనల్ విభాగం అధిపతిగా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఈసందర్భంగా పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మెనేజర్ వంశీధర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, పర్సనల్ విభాగం సిబ్బంది సిహెచ్.సత్యనారాయణ, శివ శంకర్, శ్రీలేఖ, మౌనిక, జయ, సమత, సతీష్ తదితరులున్నారు.

# విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షలు ఇవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రామగిరి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికునిగా పని చేస్తున్న నల్లూరి కల్యాణ్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న సమయంలో తేలు కుట్టి మరణించగా, మృతుని కుటుంబానికి 10లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని పెద్దపల్లి డిపిఓకు సిఐటియు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపల్లి రవీందర్ బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికుని మరణానికి కారణమైన అధికారిని విధుల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో నాయకులు కల్లెపల్లి అశోక్, మొదుంపల్లి శ్రావణ్, నవీన్ తదితరులున్నారు.

# ముగిసిన భాగవత సప్తాహ కార్యక్రమం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం స్థానిక మహిళా మండలి ఆధ్వర్యంలో గత 9 రోజుల క్రితం రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మచే ప్రారంభించిన భాగవత సప్తాహ కార్యక్రమం బుధవారం ముగిసింది.ఈ సందర్భంగా భరత్ శర్మ మాట్లాడుతూ స్వసస్థలమైన పుణ్యక్షేత్రంలోని స్వామివారి సన్నిధిలో భాగవత సప్తాహ ప్రవచనం చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా భరత్‌శర్మ దంపతులను దేవస్థానం అధికారులు,అర్చకులు ఘనంగా సన్మానించి స్వామి వారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,అధికారులు కిరణ్,శ్రీనివాస్,అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## చొప్పదండి వార్త

# ఘనంగా హిందీ దివాస్ వారోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త:



హిందీ దివస్ వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని చాకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో హిందీ బాషపై అవగాహన కలిగించడానికి వ్యాసరచన, వకృత్వ, క్విజ్, హిందీ, ఉపాన్యాస, డ్రాయింగ్, నృత్య పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు హిందిబాషాపై పట్టును సాధించే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని కె. తిరుమల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ హింది దివస్ వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు అనీస్ ఫాతిమా సహకరించిన ఇతర ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు

**- సిఐ ప్రకాష్ గౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త:

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ అద్యక్షతన డ్రగ్స్‌పై నిర్వహించిన అవగాహన సమావేశంలో ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు లోనైతే వారి భవిష్యత్తు అందకారం అవుతుందని అన్నారు. ఈ అలువాట్లు ఉన్నవారికి జైలు శిక్షలు తప్పవని తెలిపారు. 20 రోజుల నుండి 20 సంవత్సరాల వరకు శిక్షలు ఉంటాయని తెలిపారు. గంజాయి స్వీకరించిన అమ్మకాలు చేసిన చట్టరీత్య నేరమని అన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు సూచించిన మేరకు విద్యరంగంలో ప్రణాళిక రూపొందించుకుని మంచి భవిష్యత్తుకు మార్గాలను వెతుక్కోవాలని సూచించారు. ఒక్కసారి విద్యార్థిపై కేసు నమోదు అయితే జీవితాంతం అముద్ర అలాగే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

# బీజేపి నేత దిష్టిబొమ్మ దగ్ధం

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



మాజీ ప్రధాని ఇందిరాగాందీకి పట్టిన గతే రాహుల్ గాందీకి పడుతుందన్న బీజేపి నేత తన్వీందర్ సింగ్ చేసిన వాక్యాలపై రాష్ట్ర కాంగ్రెస్ నిరసన కార్యక్రమం చేపట్టింది. కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని 8 వ డివిజన్ అలుగునూర్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడీ,తన్వీందర్ సింగ్ దిష్టి బొమ్మలను కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్ర ప్రభుత్వానికి,ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బీజేపి డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు.కేంద్రం రాహుల్ గాందీ హాత్యకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఎలుకపల్లి సంపత్,గోపు మల్లారెడ్డి,ఎస్సీ సెల్ అద్యక్షులు రెడ్డిగాని రాజు,మాజీ ఎంపీటీసీ బండారి రమేష్,పోలు రాము,రమేష్,గంకిడి లక్ష్మారెడ్డి,కొత్త తిరుపతి తూముల శ్రీనివాస్,రెడ్డి, సిరిగిరినేని కొండల్‌రావు,మామిడి అనిల్,ఆశీక్‌పాష,రావుల శ్రీనివాస్ ,కాల్వ మల్లేశం,పుట్ట శ్రీనివాస్,నగునూరి శ్రీనివాస్,మెరుగుమోహన్ కాంగ్రెస్ నాయకులు పాల్లోన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు

**- సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు**

**- వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జన వేడుకలు ఎంతో వైభవంగా, ప్రశాంతంగా జరిగాయని, సహకరించిన మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ, అగ్ని మాపక, ఇతర అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ వారికి సహకరించిన వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గణేష్ మం డపాల నిర్వహా కులకు, గణేష్ ఉత్స వ కమిటీ సభ్యులకు, వేముల వాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలం దరికీ పోలీసు శాఖ తరుపున అభినం దనలు, ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను చందుర్తి మండలంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన ఇలవేల్పు అయిన సనుగుల శ్రీ గోవింద రాజుల స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు పండితులు ఆశీర్వాదం అందజేశారు. ప్రతి సంవత్సరం జన్మదినాన్ని పురస్కరించుకొని ఆది శ్రీనివాస్ గోవింద రాజుల స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబాను కూడా దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలకు సేవ కార్యక్రమాలు అందిస్తున్నారని, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం చంద్రం, బొజ్జ మల్లేశం, మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, ఎగోలపు శ్రీనివాస్, సంతపూరి బాలు, దూది శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# కొత్తపేటలో ఘనంగా శోభాయాత్ర

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం రోజున రామాలయ ప్రథమ పూజారి గణేష్ పంతులు 11 రాత్రుల్లో ఉదయం మహిళామణులతో పూజలు కుంకుమ పూజలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 11వ రోజున పూజలు అందుకొని శోభాయాత్రలకు బయలుదేరిన గణేశునికి భక్తిశ్రద్ధలతో డిజె సప్పుళ్లతో చిన్న పెద్దలు అందరూ కలిసి మహిళలు, నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఊరువాడ తిరుగుతూ ఇంటింటికి ప్రసాదం పులిహోర భక్తులకు అందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ అట్లా దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల కమిటీ అధ్యక్షులు జిరెడ్డి మహేంధర్‌రెడ్డి, వారి కమిటీలో రాయపట్నం గంగమ్మ తల్లి గోదావరిలో నిమజ్జనం చేసారు.

# ఐఎంఎ జగిత్యాల కార్యవర్గ ఎన్నిక

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఎ జగిత్యాల నగర శాఖ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా డాక్టర్ గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా డాక్టర్ కోటగిరి సుధీర్‌కుమార్, మహిళా ప్రతినిధిగా డాక్టర్ వొడ్నాల రజిత ఎన్నికైనారు. ఈ నూతన కార్యవర్గం ఒక సంవత్సరం పాటు తమ సేవలను అందిస్తారు. ఏకగ్రీవ ఎన్నిక పట్ల ప్రస్తుత అధ్యక్షులు తాటిపాముల సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్‌లు అభినందనలు తెలిపారు.

# పోషకాహారాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ**

చందుర్తి, ప్రభాతవార్త.



పోషకాహారాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బుధవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణ మాసంలో భాగంగా బండపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. తల్లులు, కిషోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు చిన్నారులకు మంచి పౌష్టికాహారం, ఆరోగ్య లక్ష్మి పథకం కింద విటమిన్‌లతో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోషక పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్‌స ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హెచ్‌ఎం ఆనంద రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అనిల్ రావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, గస్కంటి రేణుక, ఎఎన్‌ఎం వజ్రమ్మ, ఆశా కార్యకర్తలు రమణ, వసంత, మహిళా సంఘాల వివో రాధ, తల్లులు, కిషోర బాలికలు, గర్భవతులు, బాలింతలున్నారు.

# అమెరికాలో గణపతిని మంజునాథం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



అమెరికాలోని న్యూయార్క్, న్యూజెర్సీ బఫ్ఫెల్లో సిటిలలో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు గణేష్ నవరా త్రులను జరుపుకొని తరువాత ఇక్కడి సాంప్ర దాయ ప్రకారం సంప్ర దాయ దుస్తులను ధరించి చిన్నపెద్ద అనే బేద బావం లేకుండా అందరూ కలిసి కట్టుగా వెళ్లి భజనలు చేసుకుంటూ గణనాథులను నిమజ్జనం చేసి భక్తి భావాలను దేశ దేశాలలో వ్యాపింపజేసి అక్కడి ప్రజలను సంతోషపరిచారు.




# ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నియోజక వర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఉద్యోగులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసం వద్ద భారీగా కార్యకర్తలు చేరుకొని ఉదయం నుంచే జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. ఆయన నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో పండ్లను పంపిణీ చేశారు.

# జాతీయ జెండాకు అవమానం

**- చందుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా ఘటన**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా జాతీయ జెండాకు అవమానం జరిగింది. సెప్టెంబర్ 17న జాతీయ సమాఖ్య దినంగా బిఆర్ఎస్ పార్టీ వారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మంగళవారం రోజున ఎగురవేసిన జాతీయ జెండాను దించడం మరిచిపోయారు. ఈ నాయకులకు జాతీయ జెండాపై ఎంత అభిమానం ఉందో అర్ధమవుతుందని చూసిన స్థానికులు మండిపడుతున్నారు. ఎగురవేయడంలో ఉన్న చిత్తశుద్ధి జెండాను దించడంలో లేదని తెలుస్తుంది. బుధవారం ఉదయం కూడా జెండా ఎగరడంతో మండల కేంద్రానికి చేరుకున్న జోగాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరి జాన్సన్ అనే యువకుడు జెండాను చూసి కిందకు దిపి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌కు జెండా అప్పగించారు. రాజకీయ పార్టీ నాయకులు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బీజేపీ నేతలు రాహుల్‌గాంధీ బేషరత్తుగా క్షమాపణ చెప్పాలి

### తన్విదర్‌సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం
### జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త :



దేశంకోసం ప్రాణత్యాగాలు చేసిన గాంధీకుటుంబ జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదని బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీకి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేతరాహుగాందీపై ఢిల్లీ బీజేపీ నాయుడు మాజీ ఎమ్మెల్యే తన్వీదర్‌సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో తన్వీదర్‌సింగ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ రాహుల్‌గాంధీని బయటకు వస్తే చంపేస్తామని ఇందిరాగాంధీ, రాహుల్‌గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బీజేపీ నేత తన్వీదర్‌సింగ్ బహిరంగంగా మాట్లాడిన ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ధ్వజమెత్తారు. దేశానికి స్వతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తీవ్రవాదుల కుట్రలకు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ బలయ్యారన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని ఆపార్టీ నాయకులు మతం పేరుతో రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతన్నారని దుయ్యబట్టారు. బీజేపీ పెద్దల అండతో రెచ్చిపోయిన తన్వీదర్‌సింగ్ బహిరంగంగా చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు ఢిల్లీ పోలసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈవిషయంలో స్పందించడంలేదంటే తన్వీదర్‌సింగ్ వెనుక ఉండి వీరే అలా మాట్లాడించి ఉంటారనే అనుమానం కలుగుతుందని ఆరోపించారు. వివాదస్పద వ్యాఖలు చేసే వారిని చూస్తూ ఊరుకుంటే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు సంభవించే అవకాశం ఉందని, అయితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మ్రరి ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రామిడి తిరుపతిపటేల్, నాయకులు కొండ్ర సురేష్, జీడిశ్యామ్, గుడాల మహేందర్‌గౌడ్, జడల రమేష్, ఇర్ఫాన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా వైద్య ఖర్చులకై సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఊట్ల శ్రీధర్‌కు 39వేలు, బత్తుల పద్మకు 15వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నెత్తెట్ల కిరణ్ బుధవారం వారికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్ యాదవ్, మాజీ ఎంపిటిసి చెలుకల లింగ భవానీ సుధీర్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు బత్తుల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు చెలుకల ఓదెలు, నరేందర్, కిషన్, నరేష్, శ్రీశైలం, వెంకట్రాజం, మొగిలి తదితరులున్నారు.

# ఈనెల 20న కలెక్టర్ ఆఫీస్ ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కులగణన వెంటనే చేయాలని,ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని,ఈనెల 20న కలెక్టరేట్ల,ఎమ్మార్వో ఆఫీస్‌లో ముట్టడి చేస్తామని బిసి సంక్షేమ సంఘం హెచ్చరించింది.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ /సర్పంచ్/ఎంపిటిసి/జెడ్పిటిసి తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 20 శాతం నుండి 42 శాతానికి పెంచాలని గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు 4500 చెల్లించాలని డిమాండ్ చేస్తుంది.ఈనెల 20న ఛలో కలెక్టరేట్,మండల ఆఫీసుల ముట్టడి కార్యక్రమం జరపాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తిరుపురం రాంచందర్,బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్‌కుమార్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపల్లి మల్లీశ్వరి,బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి,యూత్ కోఆర్డినేటర్ హృషికేష్,ముద్దం గంగారెడ్డి,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్ధిదారుల ఆందోళన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత బంధు రెండో విడత నిధులు విడుదల కానీ బాధితులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజురాబాద్ అంబేద్కర్ కూడలీ వద్ద దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని ఉరి ప్రదర్శన కార్యక్రమాన్ని చేయకుండా అడ్డుకోవడం ఏమిటని అన్నారు. నియోజకవర్గంలోని దళిత బంధు రెండో విడత నిధులు బాధితులు నిధుల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటే పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఖమ్మంలోని చింతకానీ మండలంలో 847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32 వేల 620 విలువైన దళిత బంధు చెక్కుల ప్రోసిడింగ్ కాపీలు అందించడం జరిగిందని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ అయినా హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులు ఏం పాపం చేశారని వారు ప్రశ్నించారు. మా ఖాతాలో ఉన్న మిగతా 5 లక్షలను విడుదల చేయడానికి మీకేం నొప్పి అని అన్నారు. భట్టి విక్రమార్క ఒక్క నియోజకవర్గంకు చెందిన దళితులకే ఉప ముఖ్యమంత్రి వా... మిగతా వారికి కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా నియోజకవర్గంలోని రెండవ విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న దళితులం అంత ఏకమై సిఎం కార్యాలయం ముట్టడి చేసి నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కొలుగూరి సురేష్, మంద రాజేష్, కొలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, దసారపు నాగరాజు, మహంకాళి రమేష్, గాజుల కుమార్, సరిగొమ్ముల విజయ్, రామంచ శ్రీకాంత్, మోతే అర్జున్, సరిత, అరుణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష్య సాధింపు రాజకీయాలు శాశ్వతం కాదు

### - సహకార సంఘం అధ్యక్షులు రమణరావు

పెగడపల్లి– ప్రభాతవార్త :



కక్ష్య సాధింపు రాజకీయాలు శాశ్వతం కాదని సహకార సంఘం అధ్యక్షులు ఓరుగంటి రమణరావు ఆన్నారు. పెగడపల్లి సహకారం సంఘ పాలకవర్గ సమావేశం బుధవారం జరిగింది. సహకార సంఘం ఆవరణలో విలేకరుల సమావేశంలో అద్యక్షులు రమణరావు మాట్లాడుతూ కోఆపరెటివ్ రిజిస్టర్ నుండి విచరణకు రావటం కేవలం కక్ష్య పురితమైన విచారణ తప్ప వేరే లేదని ఆయన అన్నారు. మండలంలో ఉన్న మూడు సొసైటిలలో రెండు సొసైటిలలో విచారణ చేస్తున్నారని, మిగిలిన ఒక్క సొసైటి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరటంతో విచారణ చేయటం లేదని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి సంబధించిన బలమైన నాయకులపై బుదర జల్లే ప్రయత్నంలో భాగంగా ఆరు సొసైటిలలో విచారణ జరుపుతున్నారని అన్నారు. సూమోటగా తీసుకొని విచారణ చేయటంలో కోర్టుకు వెళ్తమన్నారు. ప్రతి సంవత్సరం కో అపరేటు రిజిస్టర్, బ్యాంకు అధికారులు విచారణ చేస్తారు కాని పెగడపల్లి సొసైటి ఆడిట్ ఎలా జరుతుందో, సంఘం ఎంత అభివృద్ధి చెందిందో సంఘ సభ్యులకు, రైతులకు తెలుసు అన్నారు. మంచి చేసే నాయకులను సంఘం నుండి వేలివేయాలనే ఉద్దేశంతో రాజకీయాలు తయారు అవుతున్నాయన్నారు. కక్ష్య సాధింపు రాజకీయాలు శాశ్వతం కాదు, అధికారం ఎప్పుడు ఒక దగ్గర శాశ్వతంగా ఉండదన్నారు. ఇలాంటి ప్రయత్నాలు నాయకులు మానుకోని ప్రజలలో ఉండే నాయకులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. ఈ సమావేశంలో పాలవర్గ సభ్యులు సాయిల్ల ఎల్లయ్య, గోపాల్ రావు, తోట మల్లేశం, మద్దెల సుధీర్, పెంట శ్రీనివాస్, హరిలాల్ నాయక్, సత్తిరెడ్డి, మస్కు సుమలత, వోల్లాల శ్రీనివాస్ సిఈవో తడకమడ్ల గోపాల్ రెడ్డి, సిబ్బంది హైమద్, అనీల్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా భగవాన్ వీరబ్రహ్మంగారి జయంతి

సంగెం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

సృష్టి మూర్తుల్లో రెండవ భగవాణుడు అవతారపురుషుడైన విష్ణుమూర్తి ద్వాపర యుగంలో క్రిష్ణుడిగా అవతరించి ద్వాపర యుగం పరిసమాప్తి అవుతున్న క్రమంలో కృష్ణుడి అవతారం చాలించి కలియుగం ప్రారంభం దశలో కృష్ణావతారం చాలించి కలియుగంలో లోకకళ్యాణం కోసం క్రీస్తు పూర్వం 16వ శాతాబ్ధంలో వీరబ్రహ్మం అవతార పురుషుడిగా సెప్టెంబర్ 17న పోతులూరి విశ్వబ్రహ్మణ కుటుంబంలో జననం పొందాడని తాళపత్ర గ్రంథాలలో తెలుస్తోంది .

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్బంగా నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందించిన గల్ఫ్ కార్మికుడు

భీమారం,ప్రభాతవార్త :



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఒక్కొక్కరు ఒక్కోరకంగా వేడుకలను జరుపుతుండగా తన అభిమాన నాయకుని జన్మదినం సందర్బంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన తన భర్త చనిపోయి కుటుంబానికి చెందిన తన భర్త చనిపోయి ముగ్గురు పిల్లలతో తల్లిగారి ఊరిలో ఉంటూ జీవనం సాగిస్తున్న ఊరి ఆడబిడ్డ దీనస్థితిని తెలుసుకున్న తేలు లక్ష్మి నర్సయ్య(బాషా) తన అభిమాన నాయకుని జన్మదినం సందర్బంగా ఇంటికి నెల రోజులకు సరిపడే వంట సామాగ్రిని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎన్నారై తేలు లక్ష్మి నర్సయ్య వారి కుటుంబానికి గ్రామ శాఖ అధ్యక్షులు గంట గంగరాజం ద్వారా ఇప్పించారు.ఈ కార్యక్రమంలో గోపిడిమహిపాల్,హరీష్,నరేష్, శ్రీనివాస్,నర్సింగరావు, అంజయ్య,రాజారెడ్డి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జీడి శ్యాంసుందర్

మానకొండూర్, ప్రభాతవార్త :



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మానకొండూర్ మండల అధ్యక్షుడిగా దేవంపల్లి గ్రామానికి చెందిన జీడి శ్యాంసుందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి కొండ్ర సంపత్, జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చామనపెల్లి చంద్రశేఖర్ అధ్వర్యంలో నూతన కమిటీని నియమించారు. మండల అధ్యక్షునిగా జీడీ శ్యాంసుందర్, ఉపాధ్యాక్షునిగా ఎల్కపెల్లి వెంకటేష్, ఆకునూరి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా కొండ్ర రాంబాబు, తాళ్లపెల్లి తిరుపతి, మాశం రామకృష్ణ, కార్యదర్శులుగా రామాక రమణయ్య, రామగిరి సాయి, సంయుక్త కార్యదర్శి బందెల కుమార్, కోశాధికారి ఎల్కపెల్లి రమేష్, ప్రచార కార్యదర్శి గాలిపెల్లి మల్లేష్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్, కుక్క అంజయ్య, మాతంగి శ్రీనివాస్, ముల్కల భూమయ్య, కనకం ప్రభాకర్, తాళ్లపెల్లి సంపత్, రొడ్డ నవీన్, రామగిరి సంతోష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. నానియామకానికి సహకరించిన అంబేడ్కర్ యువజన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు జీడీ శ్యాంసుందర్ కృతజ్ఞతలు తెలిపారు. యువజన సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని శ్యాంసుందర్ అన్నారు.

# మండలంలో విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలంలో అధికారులకు ప్రభుత్వం కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జూలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు. కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందే దిశగా ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జూలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలను పరిశీలించారు. కలెక్టర్ అర్హులైన ప్రజలకు గ్యారెంటీ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జూలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులు,మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లు మొదలగు వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వైద్యను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో జరుగుతున్న ఎన్‌సిడి సర్వే నాణ్యతను పర్యవేక్షించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జూలపల్లి మండల తహసీల్దార్ స్వర్ణ,ఎంపీడీవో పద్మజ,మండల ప్రత్యేక అధికారి శంకర్,మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి,ఏపిఒ సదానందం,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

గోదావరిఖని, ప్రభాతవార్త.



46వ డివిజన్ కాకతీయనగర్ 1, 2, 5, ఎన్టీఆర్ నగర్ 2 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసంను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిడిపిఓ అలేఖ్య, కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శైరెన్, మమత, అంగన్‌వాడీ టీచర్స్ ఆర్.శారద, బి.శ్రీలత, కె.పద్మ, సత్యలక్ష్మి, అంగన్‌వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

# ఆధునిక సామాజిక విప్లవకారుడు పెరియార్

**- ఘనంగా పెరియార్ 145వ జయంతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆధునిక సామాజిక విప్లవకారుడు పెరియార్ అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. పెరియార్ 145వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పెరియార్ ఈవి రామస్వామి స్త్రీల హక్కుల కోసం, సాంఘిక సమానత్వం దిశగా ఉద్యమాలు నడిపి హేతుబద్ధతకు కొలమానంగా సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా, అణిచివేత అనేది ఏ స్థాయిలో ఉన్న అదినాకు బద్ధ శత్రువేనని గర్జించిన యోధుడని అన్నారు. పెరియార్ భావజాలాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా వ్యాప్తి చేసి బహుజనులను ఏకం చేయాల్సిన ఆవశ్యకత అన్ని ప్రజా సంఘాల నాయకులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, సమతా సైనిక్ దళ్ ఎస్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, ఈదునూరి మల్లేష్, చందనగిరి ప్రమీల, చీమల సునీత, దొడ్డే శ్రీనివాస శర్మ, రాగం శ్రీనివాస్, స్వామి,



ఈదునూరి రాజేశం, ధర్మరాజు తదితరులున్నారు.

# 54 అడుగుల గణనాథున్ని దర్శించుకున్న కౌశిక హరి దంపతులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 54 అడుగుల భారీ గణనాథుఇన్న కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి, రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత దర్శించుకొని, పూజలు నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా ఒక్క అడుగు ఎత్తు నుంచి మొదలు కొని 54 అడుగుల ఎత్తయిన విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

# అంగన్‌వాడీ సేవలనువినియోగించుకోండి

రామగిరి-ప్రభాతవార్త


అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని



మంథని ఐసీడీఎస్ సీడీపీఓ పుష్పలత అన్నారు.రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో బుధవారం పోషన్ మహా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు.ఎస్.ఎస్.ఎఫ్.పీ ప్రోగ్రాం లో భాగంగా అంగన్వాడీ 1,2,3 సెంటర్లలో లోప పోషణ పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నప్రాసన,అక్షరభ్యాసం,శ్రీమంతాలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి వైద్యాధికారి ప్రదీప్ కుమార్,సూపర్‌వైజర్ కొప్పుల అనిత,జల్లారం డాక్టర్ సల్మాబేగం,ఎంఎల్‌హెచ్‌పి సీతారామయ్య,ఎంఎల్‌హెచ్‌పి రూప,ఏఎన్ఎం స్వరూప,అంగన్‌వాడీ టీచర్స్ పద్మ,విజయ,చంద్రకళ, అనూష,వసంత,ఆశ వర్కర్లు లక్ష్మి,రాజేశ్వరి పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘంలో అవకతవకల పై విచారణ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గన్ని సంచుల అవకతవకలపై ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రైతులు ముదిగంటి రఘునాథ్ రెడ్డి, పింగిళి నర్సింహా రెడ్డిలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కో ఆపరేటివ్ సహాయ రిజిస్ట్రార్ కరుణ కుమార్ వీణవంక కార్యాలయంలో విచారణ జరిపారు. ఈ సంఘంలో 2016 నుండి 2020 వరకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు సొసైటి గన్ని సంచులను అప్పగించగా మిగతా సంచులు గన్ని సంచులను అప్పగించగా మిగతా సంచులు సొసైటి రావాల్సి ఉండగా సెంటర్ నిర్వాహకులు ఇవ్వకపోవడంతో సొసైటి వచ్చే కమిషన్ నుండి 37 లక్షలు తీసుకొన్నారు. దీనిపై సీఈవో, సెంటర్ నిర్వాహకులతో పాటు సిబ్బంది, ఫిర్యాదుదారుల పూర్తి ఆధారాలను సేకరించి విచారణ జరుపుతున్నామని, విచారణ పూర్తయిన తర్వాత జిల్లా అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు బుధవారం విచారణ అధికారి తెలిపారు.

# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మీ అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం మూడులో పోషక ఆహార మహోత్సవాలను నిర్వహించారు. పిల్లల యొక్క ఎత్తులను చూసి బలహీనంగా ఉన్న పిల్లల తల్లుల పౌష్టగాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్త ప్రభావతి,రజితలు పాల్గొన్నారు.

# రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు.ఇందిరా నగర్ స్టేజీ వద్ద రాజీవ్ రహదారి దాటుతున్న గ్రామానికి చెందిన అలువాల శంకర్‌ను నుస్తూలాపూర్ నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు.ఈ ఘటనలో శంకర్‌తో పాటుగా ద్విచ క్రవాహనంపై వస్తున్న వ్యక్తికి గాయాల య్యాయి.స్థానికులు ఇద్దరిని ఆస్పత్రికి తరలిం చారు.శంకర్ కాలు విరిగినట్లు వైద్యులు తెలిపారు.ఇక ఇందిరానగర్ స్టేజీ పైనే మధ్యాహ్నం జరిగిన మరో ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ ఎలుక బాలయ్య గాయపడ్డారు.బాలయ్య ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతుండగా,హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న కారు ఢీకొట్టి వెళ్లిపోయింది.ఈ ప్రమాదంలో బాలయ్యకు గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే ఎల్ఎండీ పోలీస్‌లకు సమాచారం అందించారు.క్షతగాత్రున్ని 108లో ఆస్పత్రికి తరలించారు.కారును గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.ఇందిరానగర్ స్టేజీ వద్ద 10 రోజుల్లో 7 ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా ప్రమాదసూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్‌గా వకీల్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ నూతన తహసీల్దార్‌గా ఎండి వకీల్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలు భూ సమస్యలు ఉంటే నేరుగా తమ వద్దకు రావాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని మండల ప్రజలకు సూచించారు.

# గణేష్ నిమజ్జన వేడుకల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనం వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఉదయం జగిత్యాల పట్టణంలో జరుగుతున్న నిమజ్జన వేడుకలను ఆర్డీవో, మధుసూదన్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల చింతకుంట చెరువును పరిశీలించారు. జగిత్యాలలో నిమజ్జనం జరుగుతున్న విగ్రహాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన విగ్రహాలను కూడా త్వరితగతిన నిమజ్జనాలు ముగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవోలు మదుసూదన్, మున్సిపల్ కమిషనర్లు అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

## క్షేత్రస్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 7వ తేదిన ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయిన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన 11 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, జిల్లా ఎస్పీ అభినందించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌శాఖ వారికి సహకరించిన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనం విజయవంతంగా ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పాఠశాల విద్యపై హెడ్ మాస్టర్‌లు, సంబంధిత అధికారులతో సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాల విద్యపై ఓదెల మండల హెడ్ మాస్టర్‌లతో సమీక్షించారు. ఎఫ్‌ఎల్ఎన్ కార్యక్రమం అమలు, పాఠశాలలో విద్యార్థుల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో చేరుకునేలా సమయ పాలన పాటించేలా చర్యేలు తీసుకోవాలని హెడ్ మాస్టర్లకు సూచించారు. విద్యార్థులకు రెగ్యూలర్‌గా హాజరు కావాలని, తక్కువ హాజరు శాతం ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి, వారి ఇంటికి వెళ్లి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి విద్య ప్రమాణాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వమించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రావు, ఎఎంఓ డాక్టర్ పిఎం షేక్, ఓదెల మండలంలోని పాఠశాలల హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి


**- జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మండలంలో అధికారులకు ప్రభుత్వం కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూలపల్లి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు. కనీస విద్య ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా పని చేయాల ని సూచించారు. జూలపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అర్హులైన ప్రజలకు గ్యారెంటీ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలపల్లి తహాశీల్దార్ కార్యాలయంఓల పెండింగ్ ధరణి దరఖాస్తులు, మీ సేవ కేంద్రా ద్వారా జారీ చేసే సర్టిఫికేట్లు మొదలగు వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జూలపల్లి తహాశీల్దార్ స్వర్ణ, ఎంపిడిఓ పద్మజ, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎపిఓ సదానందం, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





# పెసరుబండ.. 20 కోట్ల భూమి కబ్జాపై కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఫిర్యాదు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట మండల కేంద్రంలో అత్యంత విలువైన 22గుంటల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 467, 564 లలో కొందరు భూ బకాసురులు తప్పుడు కాగితాలను సృష్టించుకుని, అధికారుల అండదండలతో కోట్ల రూపాయల ముడుపులు చెల్లించుకుని, భూ కబ్జా చేసిన ప్రభుత్వ భూమిపై బుధవారం జమ్మికుంటకు వచ్చిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండి అక్బర్‌పాషా, సోషల్ వర్కర్ గుర్రపు మహేందర్‌గౌడ్ అధారాలతో యుక్తంగా మంత్రికి ఫిర్యాదు చేసారు. 1936 నుండి 2018 వరకు జమ్మికుంట పట్టణంలో పెసరుబండగా పిలువబడే ప్రభుత్వ భూమిని 2018లో కొంత మంది కబ్జాదారులు ఒక పథకం ప్రకారంగా తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను తారుమారు చేసి, భూ కబ్జాలకు పాల్పడినట్లు మంత్రికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోనే అత్యంత 22కోట్ల విలువైన పెసరబండ భూమిని అన్యాక్రాంతం కాకుండా పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా కాపాడాలని, అక్బర్‌పాషా, మహేంద్రనాథ్‌గౌడ్‌లు మంత్రికి విజ్ఞప్తి చేసారు. భూ కబ్జాకు పాల్పడిన వారు రాత్రికి రాత్రే సిమెంట్ బిళ్లలతో ప్రహారీగోడ నిర్మించారని, ఈ అక్రమణదారులకు కొంత మంది నాయకులు అధికార యంత్రాంగం అండగా నిలవడంతో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని, ఫిర్యాదులు చేసిన వారి అంతుచూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అక్బర్‌పాషా, మహేంద్రనాథ్‌గౌడ్‌లు విజ్ఞప్తి చేసారు. గతంలో రెండు సార్లు అడ్వకేట్ జనరల్ కమీషన్, జిల్లా సర్వేయర్‌లు భూమి కొలతలు చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించారని, అలాంటి భూమిని కబ్జాదారులు దౌర్జాన్యానికి భూ అక్రమణ జరుపుతున్నారని, వారు దగ్గర ఉన్న కాగితాలు ఇటీవల కాలంలో సృష్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుకు స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రభుత్వ భూమి ఇంచు కూడా వదలమని, ఏ రోజు వరకైన ఆ భూమిని స్వాధీనం చేసుకుంటామని ఫిర్యాదు దారులకు మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# నిర్ధేశించిన గడువులోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశించిన గడువు లోగా ఖరీఫ్ 2023-24, రబీ సీజన్‌లకు సంబంధించి పెండింగ్ రైస్ డెలివరీని తప్పనిసరిగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని దనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి జిల్లా లోని రైస్ మిల్లర్ల్లు, సంబంధిత అధికారులతో పెండింగ్‌లో ఉన్న రైస్ డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24కు సంబంధించి బాకీ ఉన్న రైస్ డెలివరీ నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోనే మిల్లుల వారిగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని, లేకపోతే తగు చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్ల్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

